తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం వాకలాబా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
మంగళవారం
6- జనవరి 2026
సంపుటి 100
సంచిక 58
వెల రూ. 500
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

రాజకీయ పార్టీగా
## తెలంగాణ జాగృతి

- తెలంగాణ అస్తిత్వం, ఉద్యమకారుల గౌరవమే లక్ష్యం
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి జాగృతి రాజకీయ పార్టీగా అవతరిస్తుంది
- మహిళలు, యువత, ఉద్యమకారులకు కొత్త రాజకీయ వేదిక బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు



2లో..

స్వదేశీ నౌకా సామర్థ్యంలో
## కీలక ముందడుగు

- ఐసీజీఎస్ 'సముద్ర ప్రతాప్'ను ప్రారంభించిన రక్షణ మంత్రి
- కాలుష్య నియంత్రణలో భారత్‌కు కొత్త శక్తి






2లో..



మేడారం మహా జాతర"
## పోస్టర్ ఆవిష్కరణ

- అసెంబ్లీలో మేడారం జాతర సందడి
- సీఎం రేవంత్‌కు అధికారిక ఆహ్వానం
- రూ.230 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు

హైదరాబాద్,జనవరి 5 తరంగాలు: తెలంగాణ శాసనసభలో మేడారం మహా జాతర సందడి నెలకొంది. ప్రపంచ ప్రఖ్యాత ఆదివాసీ జాతర అయిన మేడారం మహా జాతర పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ ప్రాంగణం మేడారం జాతర వాతావరణంతో కళకళలాడింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, దేవాదాయ ధర్మాదాయఉఅటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్సీ, ఎస్టీ సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి

వివరాలు2లో..

## మాజీ మంత్రి హరీష్ రావుకు ఊరట

- ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ
- హరీష్ రావు విచారణకు అనుమతి కోరిన ప్రభుత్వం
- తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ కొట్టివేత
- విచారణకు అనుమతి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం



2లో..

భారత ఆత్మకు ప్రతీక
## సోమనాథ్ ఆలయం



భారత ఆత్మకు ప్రతీక సోమనాథ్ ఆలయం
ఆలయంపై మొదటి దాడి జరిగి
వెయ్యేళ్లు పూర్తయిన
సందర్భంగా ప్రకటన



న్యూఢిల్లీ, ,జనవరి 5 తరంగాలు: భారత ఆత్మకు ప్రతీక గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయమని అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఆలయంపై మహమ్మద్ గజనీ చేసిన మొదటి దాడికి వెయ్యేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తాజాగా ప్రధాని ఓ ప్రకటన విడుదల చేశారు. 1026 జనవరిలో ఈ దాడి జరిగిందని, భారతీయ సంస్కృతిని ధ్వంసం చేయడం నాడు గజనీ ముందున్న లక్ష్యమని పేర్కొన్నారు. పరాయి పాలకులు ఎన్నిసార్లు హిందువుల ఆలయాలను కూల్చేసినా భారతీయులు మళ్లీ వాటి జీర్ణోద్ధరణ చేపట్టారని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆలయ పునర్నిర్మాణంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ పాత్ర పోషించారని కొనియాడారు. 1951 మే 11న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆలయాన్ని పునః ప్రారంభించారని గుర్తుచేశారు. ఆలయానికి పునఃవైభవం కల్పించడం నాటి ప్రధాని నెహ్రూకు ఇష్టం లేదని, అయినప్పటికీ పటేల్ దృఢ సంకల్పంతోనే హిందువుల కల సాకారమైందని పేర్కొన్నారు. సోమనాథ్ ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడిగా తాను ఆలయ కార్యకలాపాల్లో భాగస్వామిని కావడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు.

తిరుచిరాపల్లిలో ఘనంగా
## పొంగల్ సంబరాలు

- కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్న వేడుకలు
- ప్రకృతిసమాజ అనుబంధాన్ని చాటిన పండుగ
- సర్వులకు సమృద్ధి, ఆరోగ్యం కోరుతూ సందేశం



2లో..

మాజీ ప్రియుడు
## అర్జున్‌శర్మే హంతకుడు

హైదరాబాద్ యువతి నికిత హత్య కేసు



చెన్నై/న్యూయార్క్ జనవరి 5 (తరంగాలు ప్రతినిధి): హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని గొడిశాల నికితారావు (27) గత నెల 31న అమెరికాలోని

వివరాలు2లో..

క్షత్రస్థాయిలో పార్టీ
## బలోపేతమే లక్ష్యం

- తెలంగాణలో జనసేన కమిటీల రద్దు
- తాత్కాలిక కమిటీల నియామకం
- గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సహా విభాగాల కమిటీల రద్దు
- ముప్పై రోజుల పాటు తాత్కాలిక కమిటీల పని
- జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



హైదరాబాద్, జనవరి 5 (తరంగాలు ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని క్షత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు

వివరాలు2లో..

ఆక్వాకల్చర్ రంగానికి
## చారిత్రక ముందడుగు

- దేశంలోనే తొలి ట్రాపికల్ ఆర్ఏఎస్ ట్రౌట్ ఫారం ప్రారంభం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్న ప్రారంభోత్సవం
- యువతకు శిక్షణ, తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు బలం



2లో..

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
మంగళవారం 6-1-2026

## స్వదేశీ నౌకా సామర్థ్యంలో కీలక ముందడుగు


గోవా, జనవరి 5 తరంగాలు::భారత్ నౌకా నిర్మాణం, సముద్ర భద్రతలో స్వావలంబన దిశగా మరో కీలక ముందడుగు వేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గోవాలో భారత తీర రక్షక దళానికి చెందిన కాలుష్య నియంత్రణ నౌక ఇండియన్ కోస్ట్ గార్డ్కు చెందిన 'సముద్ర ప్రతాప్‌ను అధికారికంగా ప్రారంభించారుగోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ నిర్మించిన రెండు కాలుష్య నియంత్రణ నౌకలలో ఇది మొదటిది. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ తయారు చేసిన ఈ నౌక 60 శాతం కంటే ఎక్కువ స్వదేశీ భాగాలతో నిర్మించబడడం విశేషం. ఇది భారత్‌లో పూర్తిగా దేశీయంగా రూపకల్పన చేసిన తొలి కాలుష్య నియంత్రణ నౌకగా చరిత్ర సృష్టించిం'సముద్ర ప్రతాప్ణ ప్రస్తుతం భారత తీర రక్షక దళంలోనే అతిపెద్ద నౌకగా నిలిచింది. సముద్రంలో చమురు లీకులు, పారిశ్రామిక కాలుష్య ఘటనల సమయంలో తక్షణ స్పందన కోసం ఈ నౌక కీలకంగా పనిచేయనుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు సముద్ర భద్రతను మరింత బలోపేతం చేయడమే దీని లక్ష్యంఈ నౌక ప్రారంభం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యనికి నౌకా రంగంలో మరింత బలం చేకూరిందని రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. స్వదేశీ సాంకేతికతతో తయారైన ఈ తరహా నౌకలు భవిష్యత్తులో భారత సముద్ర శక్తిని మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు.

## మేడారం మహా జాతర" పోస్టర్ ఆవిష్కరణ

మొదటి పేజి తరువాయి

లక్ష్మణ్ కుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్తో పాటు పలువురు మంత్రులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ సందర్భంగా మేడారం ఈఓ వీరస్వామి, సమ్మక్కఉసారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఇతర పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం కంకణం కట్టి, కండువా కప్పి, బంగారం అందజేసి ప్రముఖులను మహా జాతరకు ఆహ్వానించారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు మేడారం జాతర విశిష్టతను కొనియాడారు.ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మేడారం అభివృద్ధికి ప్రభుత్వం రూ.230 కోట్లతో విస్తృత పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ నెల 19న సమ్మక్కఉసారలమ్మల గద్దెలు, ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్నారు.సరికొత్తగా అభివృద్ధి చేస్తున్న మేడారం ఆలయ ప్రాంగణం మరో వెయ్యి సంవత్సరాల పాటు నిలిచేలా పూర్తిగా రాతి కట్టడాలతో నిర్మాణం జరుగుతోంది. సమ్మక్కఉసారలమ్మల త్యాగాలు, ఆదివాసీ చరిత్ర ప్రతిబింబించేలా ద్వారాలు, ప్రహరీలు రూపొందించారు. ఆదివాసీ సంస్కృతి, ఆధ్యాత్మికత, ఆధునికత సమ్మేళనంగా మేడారం మహా జాతరకు సన్నాహాలు జరుగుతున్నాయి.ఏటా లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే మేడారం మహా జాతరకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులకు అధికారికంగా ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఆహ్వానం అందుకున్న ప్రముఖులు ఆదివాసీల అతిపెద్ద జాతరకు తప్పకుండా హాజరవుతామని భరోసా ఇచ్చారు.

## నేను సంతోషంగా లేనని మోడీకి తెలుసు



వాషింగ్టన్: భారత్-రష్యా చమురు ఒప్పందాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంఎ మరోసారి మండిపడ్డారు. రష్యా చమురు కొనుగోళ్లు కొనసాగిస్తే సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీచాలా మంచి వ్యక్తి అని ట్రంప్ పేర్కొన్నారు. తాను సంతోషంగా లేనని ప్రధాని మోదీకి తెలుసన్నారు. తనను సంతోషపెట్టడం భారత్ కు చాలా ముఖ్యమని ట్రంప్ స్పష్టం చేశారురష్యా నుండి ఇంధన కొనుగోళ్లు దేశీయ ఇంధన భద్రతకు అవసరమని భారతదేశం సమర్థించుకుంటున్నప్పటికీ, న్యూఢిల్లీకి రష్యాతో ఉన్న ఇంధన వాణిజ్యంపై వాషింగ్టన్‌లో నిఘా పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ హెచ్చరిక చేశారు. సుంకాలకు సంబంధించిన ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలలో పురోగతిని కొనసాగించాల్సిన ప్రాముఖ్యతను ఇద్దరు నాయకులు నొక్కి చెప్పిన కొన్ని వారాల తర్వాతే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హందీర్ఘకాలంగా కొనసాగుతున్న వాణిజ్య ప్రతిష్టంభనను పరిష్కరించడానికి భారత, అమెరికా అధికారుల మధ్య కొత్త విడత చర్చలు ప్రారంభమైన సమయంలోనే ఈ ఫోన్ కాల్ జరిగింది. ఈ ఏడాది ప్రారంభంలో చర్చలు మొదలైనప్పటికీ, అమెరికా భారతీయ దిగుమతులపై 50 శాతం వరకు సుంకాలు విధించడంతో వాటికి అంతరాయం ఏర్పడింది. ఇటీవల, భారతదేశంలోని అమెరికా రాయబార కార్యాలయం కూడా సుదీర్ఘ వాణిజ్య ఒప్పంద చర్చల మధ్య ప్రధాని మోడీని ట్రంప్ ప్రశంసించిన మాటలను ఉటంకించింది. సోషల్ మీడియా పోస్ట్‌లో, ట్రంప్ భారతదేశాన్ని ఒక అద్భుతమైన దేశంగా అభివర్ణించారు. వెనిజువెలాపై అమెరికా దాడి చమురు సమస్యను మరోసారి భౌగోళిక రాజకీయాల కేంద్ర బిందువుగా మార్చింది. వెనిజువెలా వద్ద భారీ చమురు నిల్వలు ఉన్నాయి. వాటి మొత్తం 303 బిలియన్ బ్యారెళ్లకు పైగా ఉంది. ఇవి ప్రపంచంలోనే అతిపెద్ద నిరూపిత నిల్వలుగా నిలుస్తున్నాయి. అయితే, అమెరికా ఆంక్షలు, పెట్టుబడుల కొరత కారణంగా ఉత్పత్తి రోజుకు 10 లక్షల బ్యారెళ్లకు పడిపోయింది. వెనిజులా ప్రపంచంలోనే అతిపెద్ద నిరూపిత చమురు నిల్వలను కలిగి ఉందన్న విషయం తెలిసిందే.

# రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి

హైదరాబాద్, జనవరి 5 (తరంగాలు ప్రతినిధి):

వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి జాగృతి ఒక సంపూర్ణ రాజకీయ పార్టీగా ఎదుగుతుందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల తరఫున నిలబడి పోరాటం చేస్తూ జాగృతి ఒక శక్తిగా ఎదుగుతుందని ఆమె ప్రకటించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేసే పార్టీ కావాలని కోరుకునే లెఫ్ట్ పార్టీల కార్యకర్తలు, ఉద్యమకారులు, వివిధ సామాజిక వర్గాల వారు తనకు మద్దతివ్వాలని ఆమె పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన లక్షలాది మంది ఉద్యమకారులకు టీఆర్ఎస్‌లో కనీస గౌరవం కూడా దక్కలేదని కవిత ఆరోపించారు. వేలాది పదవులు ఖాళీగా ఉన్నప్పటికీ ఉద్యమకారులకు అవకాశం ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆడబిడ్డలకు కూడా తగిన గుర్తింపు, అవకాశాలు రాలేదని పేర్కొన్నారు. తనకు కూడా రాజకీయంగా ఎదగకుండా అడ్డంకులు సృష్టించి, అవమానాలకు గురిచేశారని వ్యాఖ్యానించారు.తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రూ.14 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టి రూ.12 లక్షల కోట్లు ఖర్చు చేశారని, ఇరిగేషన్‌కే లక్ష 89 వేల కోట్లకు పైగా వెచ్చించారని చెప్పారు. అయినా పేద ప్రజలకు ఇళ్లు ఎందుకు ఇవ్వలేకపోయారో పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొంత మంచి జరిగినప్పటికీ అది శాశ్వతంగా నిలిచేలా చేయలేదని విమర్శించారు. తెలంగాణ వచ్చాక పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని ప్రజల్లో ఉన్న ఆశలను పూర్తిగా అడియాశలుగా మార్చారని అన్నారు.ఇక కాంగ్రెస్ పార్టీ గత రెండేళ్లుగా మహిళలు, నిరుద్యోగులు, ఉద్యమకారులను మోసం చేస్తోందని కవిత ఆరోపించారు. గత పన్నెండేళ్లుగా రెండు ప్రధాన పార్టీలు ప్రజలను మభ్యపెట్టి మోసం చేశాయని అన్నారు. తెలంగాణ అనే పేరు, ఆత్మగౌరవాన్ని తనలో నింపుకొని మన అస్తిత్వం కోసం పోరాడే కొత్త రాజకీయ శక్తి రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ రాని విద్యార్థులు, ఉపాధి అవకాశాలు లేని నిరుద్యోగులు, ఆదివాసీ, గిరిజన, దళిత, మైనార్టీ బిడ్డలు జాగృతిలో చేరి పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆడబిడ్డల హక్కులు, అస్తిత్వం కోసం పోరాడే శక్తిగా జాగృతి నిలుస్తుందని తెలిపారు. రాజకీయ బ్యాక్‌గ్రౌండ్ లేని యువత, మహిళలు కూడా రాష్ట్ర రాజకీయాలను మార్చగలరన్న నమ్మకం కలిగించాలని అన్నారు.నైతిక విలువలతోనే తన రాజీనామాను ఆమోదించాలని కౌన్సిల్‌లో మరోసారి కోరినట్లు కవిత వెల్లడించారు. అన్ని బంధాలు తెంచుకొని అవమాన భారంతో ఇంటి పార్టీ నుంచి బయటకు వచ్చానని, ఉద్యమకారులు, అమర వీరుల కుటుంబాలను క్షమించాలని జనం బాట మొదటి రోజే కోరినట్లు చెప్పారు. జాగృతి ఒక గుంపుగా, ఒక ఉద్యమంగా, ఒక రాజకీయ పార్టీగా మారి తెలంగాణ కోసం పోరాడుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఆడబిడ్డలకు పౌరుషం ఎక్కువని, అవమానిస్తే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

## ఆక్వాకల్చర్ రంగానికి చారిత్రక ముందడుగు

రంగారెడ్డి, జనవరి 5 తరంగాలు:

తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో దేశంలోనే తొలి వాణిజ్య స్థాయి ట్రాపికల్ రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత రెయిన్‌బో ట్రౌట్ ఫారం మరియు పరిశోధనా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డైరీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతతో కూడిన ఆక్వాకల్చర్ ప్రాజెక్టులు తెలంగాణ రాష్ట్రానికి కొత్త అవకాశాలను తెస్తాయని పేర్కొన్నారు. ఖచ్చితమైన ఇంజినీరింగ్, నియంత్రిత జీవ వ్యవస్థలు, ఆధునిక నీటి పునర్వినియోగ సాంకేతికతలతో రూపొందిన ఈ కేంద్రం ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఉందని తెలిపారుఈ కేంద్రం యువతకు ప్రత్యక్ష శిక్షణ, ప్రదర్శన కేంద్రంగా పనిచేస్తూ, అధునాతన ఆక్వాకల్చర్ వ్యవస్థలు, ఆటోమేషన్, బయోసెక్యూరిటీ అంశాల్లో ప్రాయోగిక అనుభవం అందించనుందని వివరించారు.



దీని ద్వారా మత్స్యరంగంలో మానవ వనరుల నైపుణ్యం పెరిగి, ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని అన్నారతెలంగాణలో ఆక్వాకల్చర్ రంగాన్ని మరింత శక్తివంతం చేయడంలో ఇలాంటి ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా గణనీయమైన ప్రోత్సాహం అందిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు

## తిరుచిరాపల్లిలో ఘనంగా పొంగల్ సంబరాలు

తిరుచిరాపల్లి, జనవరి 5 తరంగాలు:

తమిళనాడులోని తిరుచిరాపల్లిలో నిర్వహించిన పొంగల్ పండుగ సంబరాలు ఉత్సాహంగా సాగాయి. ఈ వేడుకల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొని ప్రజలతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పొంగల్ పండుగ ప్రకృతి, వ్యవసాయం, సమాజంతో మనకున్న గాఢమైన అనుబంధాన్ని గుర్తు చేస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. ఇది కృతజ్ఞత, సామరస్యానికి ప్రతీకగా నిలిచే పవిత్ర పండుగ అని అభిప్రాయపడ్డారు. రైతుల శ్రమను గౌరవిస్తూ ప్రకృతితో సమతుల్య జీవన విధానాన్ని చాటే పండుగగా పొంగల్ ప్రత్యేకతను వివరించారు. గ్రామీణ సంప్రదాయాలు, సాంస్కృతిక కార్యక్రమాల తో తిరుచిరాపల్లి ప్రాంతం పొంగల్ సంబరాలతో కళకళలాడింది. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పండుగ వాతావరణం అంతటా ఆనందం, ఉత్సవ సందడి నెలకొంది.ఈ పొంగల్ పండుగ సర్వులకు సమృద్ధి, ఆనందం, మంచి ఆరోగ్యం ప్రసాదించాలని కేంద్ర మంత్రి అమిత్ షా ఆకాంక్షించారు. ప్రకృతిఉమానవ సంబంధం మరింత బలపడాలని, దేశ ప్రజలందరికీ శుభఫలితాలు అందాలని ఆయన కోరారు

## మాజీ మంత్రి హరీష్‌కు రావు ఊరట

న్యూఢిల్లీ,జనవరి 5 తరంగాలు:

ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో కీలక ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ నేత హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా తిరస్కరించింది.హరీష్ రావు విచారణకు అనుమతించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ఆ విజ్ఞప్తిని కోర్టు తోసిపుచ్చింది. దీంతో ఈ దశలో హరీష్ రావును విచారించేందుకు అనుమతి లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.ఈ పరిణామంతో ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో తెలంగాణ ప్రభుత్వానికి గట్టి న్యాయపరమైన అడ్డంకి ఎదురైంది. కోర్టు తీర్పుతో కేసు దిశపై రాజకీయ, న్యాయ వర్గాల్లో విస్తృత చర్చ మొదలైంది.ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం తదుపరి న్యాయపరమైన చర్యలపై సమీక్ష చేయనున్నట్లు సమాచారం. మరోవైపు, సుప్రీం కోర్టు నిర్ణయం రాజకీయంగా కూడా కీలకంగా మారింది.

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం

మొదటి పేజి తరువాయి

పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని పలు కమిటీలను రద్దు చేసి, వాటి స్థానంలో తాత్కాలిక కమిటీలను నియమించనున్నారు.ఈ నిర్ణయంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కమిటీలు, వీరమహిళ విభాగం, యువజన విభాగం, విద్యార్థి విభాగ కమిటీలను రద్దు చేశారు. వాటి స్థానంలో కొంతమంది సభ్యులతో తాత్కాలిక కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ తాత్కాలిక కమిటీలు ముప్పై రోజుల పాటు పనిచేస్తాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తాత్కాలిక కమిటీ సభ్యులు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో, అలాగే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు వందల వార్డుల్లో పర్యటించనున్నారు. ప్రతి ప్రాంతం నుంచి కనీసం ఐదుగురు సభ్యులతో జాబితాను సిద్ధం చేసి పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకురావడం వారి ప్రధాన బాధ్యతగా ఉంటుంది.ప్రక్రియ పూర్తైన అనంతరం పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేలా నూతన కమిటీలను ప్రకటిస్తామని జనసేన నాయకత్వం స్పష్టం చేసింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ఈ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించారు

## మాజీ ప్రియుడు అర్జున్‌శర్మే హంతకుడు

మొదటి పేజి తరువాయి

మేరీల్యాండ్‌లో కత్తిపోట్లకు గురై హత్యకు గురైన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసు కీలక మలుపు తీసుకున్నది. నికితను హతమార్చింది తన మాజీ ప్రియుడు అర్జున్ శర్మేనని అక్కడి పోలీసులు తేల్చారు. నికితను హత్య చేసిన తర్వాత అజయ్ శర్మ ఈనెల 2న నికిత ఆచూకీ తెలియడం లేదని పోలీసులకు కాల్ చేసి ఫిర్యాదు చేశాడు. ఇందులో ట్విస్ట్ ఏమిటంటే.. ఆ తర్వాత తనకేమీ తెలియనట్లు హుటాహుటిన విమానంలో భారత్‌కు పలాయనం చిత్తగించాడుతన స్వస్థలమైన తమిళనాడుకు చేరుకున్నాడు. మేరీల్యాండ్ పోలీసులు మాత్రం హత్య కేసును సీరియస్‌గా తీసుకుని దర్యాప్తును వేగవంతం చేశారు. దీనిలో భాగంగానే అజయ్‌శర్మపై అనుమానంతో తన గదిని సోదా చేశారు. పోలీసులు ఆ గదిలో నికిత మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే అమెరికా ఫెడరల్ ఏజెన్సీలు, భారత అధికారుల సమన్వయపరిచి ఇంటర్ పోలీసులను అప్రమత్తం చేశారు. సోమవారం ఇంటర్‌పోల్ పోలీసులు నిందితుడు అర్జున్ శర్మను తమిళనాడు రాజధాని చెన్నైలో అదుపులోకి తీసుకున్నారుహత్య వెనుక ఆర్థిక లావాదేవీలనికితారావు హత్య వెనుక ఆర్థిక లావాదేవీలు ఉన్నట్లు మృతురాలి సోదరి సరస్వతి ఆరోపిస్తున్నారు. ఈమేరకు ఢిల్లీలోని భారత రాయబార కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. 'నికితను హత్యచేయడానికి కొద్దిరోజుల ముందు అర్జున్‌శర్మ ఆమె బ్యాంకు ఖాతా నుంచి రూ.3.16 లక్షలను తన ఖాతాకు బదిలీ చేసుకున్నాడు. అంతకుముందు నికిత కుటుంబం నుంచి మరో రూ.4.7 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఈనెల 2న కూడా తనకు మరో వెయ్యి డాలర్లు ఇవ్వాలని సరస్వతిని కోరాడఅందుకు సరస్వతి నిరాకరించింది. అప్పుల బాధ నుంచి తప్పించుకునేందుకే అర్జున్‌శర్మ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు' అంటూ సరస్వతి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె కొలంబియాలోని వేద హెల్త్ సంస్థలో డేటా అనలిస్ట్‌గా పనిచేస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే ఆమె తాను పనిచేస్తున్న సంస్థ నుంచి ఉత్తమ ఉద్యోగిని అవార్డు అందుకున్నారు. ఇంతలోనే ఈ విషాదం చోటుచేసుకోవడం కుటుంబ సభ్యులు తీవ్రమైన దిగ్భ్రాంతికి గురయ్యారు.

## పీవోకేను భారత్‌లో కలపాలి

జైపూర్, జనవరి 5: పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)తో సహా జమ్మూ కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో విలీనం చేయాలని బ్రిటన్ ఎంపీ బ్లాక్‌మన్ పేర్కొన్నారు. అలాగే ఆర్టికల్ 370ని రద్దు చేయాలని తాను మూడు దశాబ్దాల క్రితమే చెప్పానన్నారు. జమ్మూ కశ్మీర్‌లోని ప్రాంతాలను బలవంతంగా ఆక్రమించుకోవడం, పీవోకే ప్రాంతంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విస్తరించడం సరైన చర్య కాదని పేర్కొన్నారు.జైపూర్‌లో జరిగిన హై టీ కార్యక్రమంలో బ్రిటన్ ఎంపీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఆర్టికల్ 370 రద్దును ఇప్పుడు కాకుండా 1992లో కశ్మీరీ పండితుల వలసల కన్నా ముందే చేపట్టాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.అక్రమంగా ఆక్రమించడమే కాకుండా పీవోకే ప్రాంతంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విస్తరిస్తుండడం సరైన చర్య కాదని బాబ్ బ్లాక్‌మన్ అన్నారు. గతేడాది పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. కశ్మీర్‌లో పరిస్థితులు మెరుగుపడుతుండడంతో అక్కడ శాంతి నెలకొందని తాను భావించానని.. కాని పహల్గాం దాడితో ఉగ్ర సమస్య మళ్లీ వెలుగులోకి వచ్చిందన్నారు

## చైనీస్ మాంజాపై ఉక్కుపాదం

### - పౌరులు సహకరించాలి: సీపీ సజ్జనర్

హైదరాబాద్, జనవరి 5 తరంగాలు::

సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు, వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తామని నగర పోలీసు కమిషనర్ వీ.సీ. సజ్జనర్ స్పష్టం చేశారు. పక్షుల స్వేచ్ఛకు, అమాయక వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న ఈ ప్రమాదకరమైన మాంజాను రహస్యంగా విక్రయించినా, నిల్వ ఉంచినా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.చైనీస్ మాంజా నియంత్రణకు సంబంధించి క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సీపీ వెల్లడించారు. పండుగ పూట గాలిపటాలు ఎగురవేయడం సంప్రదాయమే అయినప్పటికీ, అది ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదని హితవు పలికారు. చైనీస్ మాంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తోందని, ఇది మట్టిలో కలవకుండా ఏళ్ల తరబడి అలాగే ఉండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ



చట్టంఉ1986 ప్రకారం ప్రభుత్వం చైనీస్ మాంజా తయారీ, విక్రయం, నిల్వ, వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధించినట్లు గుర్తుచేశారు.ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు నగరవ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. అన్ని జోన్లలో కైట్స్ విక్రయ కేంద్రాలు, చిన్న కిరాణా దుకాణాలు, అనుమానిత గోదాములపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహిస్తారని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా చైనీస్ మాంజాను రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలు, పార్శిల్ సర్వీసులపైనా నిఘా పెంచామని, వారి ప్రమేయం తేలితే ఏజెన్సీ యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని సీపీ సజ్జనర్ విజ్ఞప్తి చేశారు. చైనీస్ మాంజాలో ప్లాస్టిక్, సింథటిక్ పదార్థాలు, గాజు పెంకుల పూత ఉండటంతో ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలు, పిల్లలకు వేళ్లు తెగిపోవడం వంటి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మెటాలిక్ పదార్థాల కారణంగా విద్యుత్ తీగలకు తగిలితే షాక్‌తో ప్రాణనష్టం సంభవించే ప్రమాదమూ ఉందన్నారు. సంప్రదాయ నూలు దారాలతోనే గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు.నగర పౌరులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సీపీ పిలుపునిచ్చారు. పరిసరాల్లో ఎవరైనా నిషేధిత చైనీస్ మాంజాను విక్రయిస్తున్నట్లు లేదా నిల్వ చేసినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కు లేదా హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నెంబర్ 9490616555కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 05,తరంగాలు : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల ఇల్లంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2001-02 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 100 మంది విద్యార్థులు 25 ఏండ్ల తరువాత (సిల్వర్ జూబ్లీ)అదే పాఠశాలలో ఒకరినొకరు కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. పాతికేళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.. అటహాసంగా జరిగింది..తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను పూర్వ విద్యార్థులను కలుసుకునీ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుందాం అంటూ వారి వారి జీవితంలో ఎదురయ్యే సమస్యల గురించి వారి కుటుంబ స్థితిగతుల గురించి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపాఠశాలలో చదువుకున్న పాత విద్యార్థులు అంత ఒకచోట చేరి, తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.. నాటి మిత్రులతో, ఉపాధ్యాయులతో తిరిగి కలుసుకున్న ఈ మధురజ్ఞాపకాల నెమరువేసుకున్నారు.. మన చిన్ననాటి అల్లరి, చదువుకున్న రోజులు, తోటి విద్యార్థులతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకొని ఆనందంతో పరవశించిపోయారువివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ మన తోటి విద్యార్థులు యోగక్షమాలను మరొకరు వేదిక పై పంచుకున్నారు... మన జ్ఞాపకాలను నెమరు వేసుకోవడమే కాదు మన కష్టసుఖాలను సైతం పాలుపంచుకుందాం... ఒక్కరి కొక్కరు ధైర్యం చేసుకోవడంతో పాటు వారి బాల్యమిత్రుడు అమెరికాలో స్థిరపడ్డ నాంపల్లి రవీందర్ కోసం పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి స్నేహితులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడడంతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా సంతోషం వ్యక్తం చేశారు...అమ్మాయిలు అంత అక్క చెల్లెలగా గాజులు వేసుకుని మనమంత ఒక్క కుటుం బంగా కష్ట సుఖాలలో పాలుపంచుకుందాం అంటూ ఆత్మీయంగా కౌగిలించుకున్నారు.. అనంతరం ప్రధానోపాధ్యాదయులు జైపాల్ రెడ్డి , ఉపాధ్యాయులు ప్రకాష్ రావు, సుధాకర్, శ్రీనివాస చారి, నరసింహాస్వామి, మల్లయ్య, దయాకర్, శ్రీనివాస చార్యులు, రాజేంద్రప్రసాద్, ప్రైమరీ స్కూల్ షరా టీచర్, మాట్లాడుతూ... తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను గుర్తించుకుని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారవిద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారుఅనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారుఈ కార్యక్రమ నిర్వాహకులు శంకపల్లి కనకాచారి, మునుకుంట్ల సంతోష్, బోయిన కుమారస్వామి, బోడిద అజిత్ కుమార్, కొండేటి భాస్కర్, నాంపల్లి హేమలత స్రవంతి, నల్ల స్వప్న, జోగుల కుమారస్వామి తదితరుల పాల్గొన్నారు








## బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థి ఆత్మహత్య



వరంగల్ ప్రతినిధి, జనవరి 05,తరంగాలు : బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో బీ టెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి వంశీ వర్మ సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మామునూరులోని అద్దె గదిలో ఉరేసుకుని వంశీ వర్మ ఆత్మహత్య చేసుకున్నాడు. పెద్దపల్లి జిల్లాకు చెందిన వంశీవర్మ న్యూ ఇయర్ కోసం వెళ్లి రెండు రోజుల క్రితం వచ్చినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న మామూనూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతి కి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతి కి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కొణిజర్ల ఎస్సై సూరజ్

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 5 తరంగాలు : డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొణిజర్ల ఎస్సై సూరజ్ అన్నారు. ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా కొణిజర్ల లో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ఉద్యోగాలు, లోన్లు వంటివి ఇప్పిస్తామని ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే నమ్మవద్దని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా ఌఌ.ఌఎవతీ-ఌతీఅఎవ.స్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాల గురించి అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు జాగ్రత్త వహించాలని కోరుతున్నారు, తద్వారా ఆర్థిక మోసాలను అరికట్టవచ్చని వివరించారు



## రోడ్డు భద్రత మాసోత్సవం అవగాహన

**రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే సీట్ బెల్ట్ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి జిల్లా రవాణా శాఖ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శీలం వెంకట్ రెడ్డి**




కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, జనవరి.05, తరంగాలు:రోడ్డు భద్రత మాసో త్సవాలను రవాణా భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం రోడ్డు భద్రతా నియమాలు, నిబంధనల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా రవాణా శాఖ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శీలం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్‌లు ధరించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే సురక్షతంగా ప్రయాణం చేసి ఇంటికి చేరుకోవచ్చని తెలిపారు.ముఖ్యంగా వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడకూడదని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. అలాగే ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే ఆటోలు, ఇతర ప్రైవేట్ రవాణా వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను తీస్తుళ్లకూడదని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్‌లో వెళ్లడం, అతివేగం వంటివి ప్రమాదాలకు ప్రధాన కారణాలని శీలం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు కూడా ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించడంతో పాటు, తమ కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, ఆర్టీఏ నెంబర్ రావుల మురళి, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్, పాఠశాల ప్రిన్సిపల్, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## కస్తూర్బా విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ




జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 5,(తరంగాలు): మండల కేంద్రంలోని సాగరం క్రాస్ రోడ్ లో గల కస్తూర్బా విద్యారణ్య పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేశారు ఇట్టి కార్యక్రమానికి స్టేషన్ ఘన్పూర్ లయన్స్ క్లబ్ ఎం జె ఎఫ్ మధుసూదన్ ట్రెజరర్ కోతి అశోక్ జఫర్గడ్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడాల పూర్ణచందర్ మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి సమయాన్నికూలంగా ఇష్టంగా కష్టపడి శ్రద్ధతో చదువుకోవాలని చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తేవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ అంచూరి యుగంధర్, లైన్స్ క్లబ్ ప్రతినిధులు మాడ శ్రీధర్ ఎదిలాపురం మదన్మోహన్ మెరుగు రాజు కందగట్ల శివప్రసాద్ బజ్జూరి సంతోష్ కుమార్ శ్రావణ్ కుమార్ పల్లె రాజిరెడ్డి టీచింగ్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జెండా పండుగ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### ఖమ్మం కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం బ్యూరో,జనవరి 5 తరంగాలు :జెండా పండుగ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఖమ్మం కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏ ఐ సి సి ఇంచార్జి మీనాక్ష నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏ ఐ సి సి సెక్రటరీ పెరుమాళ్ విశ్వనాథన్ మరియు సచిన్ సావంత్ ల దిశానిర్దేశాల మేరకు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన మండల , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశం నిర్వహించనైనది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 8వ తారీఖు లోపు మండలాల్లోని గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల జాబితాలను జిల్లా కాంగ్రెస్ కార్యాలయమునకు పంపించవలసిందిగా కోరారు., ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు జనవరి 26 వ తేదీ నుండి జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు, ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి జెండా కట్టి జెండా పండుగ కార్యక్రమమును జయప్రదం చేయాలని కోరారు. అదే విధంగా జెండాలు, మరియు ఇతర సామాగ్రి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షులకు అందజేయాలని మండల పట్టణ అధ్యక్షుల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.అదే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, వీ బి జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రజలకు ఉపాధి హక్కుపంచాయితీలకు పాలనా హక్కులు తిరిగి కల్పించాలని ఏ ఐ సి సి ఆదేశానుసారం రాబోయే రోజుల్లో కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేసినారు. అదే విధంగా మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కీ రోల్ గా వ్యవహరిస్తూ మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మరియు సహచర మంత్రి వర్గం అందిస్తున్న ప్రజా పాలనలో పేదలకు అన్ని పథకాలను చేరేలా చూడాలని తద్వారా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, గాలి దుర్గారావు,కొమ్మినేని రమేష్ బాబు, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేంద్ర, కాసర చంద్రశేఖర్ రెడ్డి, శివ వేణు, పంది వెంకటేశ్వర్లు, కళ్యాం వెంకటరెడ్డి తదితర మండల పట్టణ అధ్యక్షులు, ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, బోజెడ్ల సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## కోనసీమ జిల్లా ఓఎన్జీసీలో గ్యాస్ లీక్

అమరావతి, జనవరి 5: ఆంధ్రప్రదేశ్‌లోని అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓఎన్జీ సీలో గ్యాస్ లీక్ అవడం తీవ్ర కలకలం రేపిం ది. రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇర్సుమండ గ్రామంలో సోమవా రం ఓఎన్జీసీ చమురు బావి నుంచి భారీ గ్యా స్ లీక్ అయి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. దీంతో ఆ ప్రాంత ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయిఓఎన్జీసీకి చెందిన మోరీ బావి వద్ద ఉన్న గ్యాస్ పైప్‌లైన్ నుంచి ఒక్కసారిగా గ్యాస్ పైకి చిమ్మడంతో మంటలు వ్యాపించాయి. దాదాపు రెండు గంటల పాటు పెద్ద శబ్దాలతో గ్యాస్ లీక్ అవడంతో గ్రామస్తులు ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు. గ్యాస్ లీక్ అయి చెలరేగిన మంటలతో సమీపంలోని కొబ్బరి తోటలు దగ్ధమయ్యాయి. దాదాపు 500కు పైగా కొబ్బరి చెట్లు కాలిపోయినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు

## చిన్నవంగర సెక్షన్‌లో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు

### టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ శాఖ

పెద్ద వంగర జనవరి 4 తరంగాలు

మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం చిన్నవంగర సెక్షన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సి జి ఆర్ ఎఫ్ఉ1, కే యూ టి యు, ఎన్.వి.07/1/2026 నిబంధనల ప్రకారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టును ఏర్పాటు చేసినట్లు టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల చైర్‌పర్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోకల్ కోర్టు ద్వారా విద్యుత్ పునరుద్ధరణ,కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు,వోల్టేజ్ హెచ్చుతగుసమస్యలు,డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లోపాలు ఉన్న మీటర్ల మార్పు, నూతన విద్యుత్ సర్వీసుల మంజూరు, సర్వీస్ పేరు మారువాడకానికి మించిన బిల్లులు,కేటగిరీ మార్పు,సర్వీస్ రద్దు వంటి అంశాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులనువ్రాతపూర్వకంగా స్వీకరిస్తామని వెల్లడించారు. ఈ ఫిర్యాదులనఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు సంబంధిత లోకల్ కోర్టులో స్వీకరిస్తామని తెలిపారు. కావున చిన్నవంగర సెక్షన్ పరిధిలోని టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనివిద్యుత్ శాఖ అధికారులు ఈ సందర్భంగా కోరారు

# ముళ్లపొదలతో ట్యాంకు పరిసరాలు..

**-పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి..-అడ్డగోలుగా వాటర్ ట్యాంక్ నిర్వహణ-ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం..-హజ్మీరా హీరామాన్ తండా**

**-పంచాయతీ పరిధి భగవాన్ తండాలోముళ్లపొదలతో దర్శనమిస్తున్న ట్యాంకు పరిసరాలు**




శ్రీపాలేరు ఆర్సీ ,05జనవరి ( తరంగాలు) : పంచాయతీలకు పాలకవర్గాలు లేక సుమారు 20నెలల కాలం పైనే అయింది. ఇటీవల కాలంలోనే ప్రభుత్వం స్థానిక సంస్థలఎన్నికలు నిర్వహించింది. గ్రామాలకు నూతన సర్పంచ్ లు పదవీప్రమాణ స్వీకారం చేశారు. కొన్ని గ్రామాలలో గెలిచిన సర్పంచ్ లు తమ గ్రామాలలో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గతంలో మిగిలిపోయిన పనులు, గ్రామంలో చేపట్టవలసిన పనులు పంచాయతీ కార్యదర్శుల నుంచి నివేదికలు తెప్పించుకుని పరిశీలన చేస్తున్నారు. వాటికి పరిష్కార మార్గం పాలకులకు విన్నవించి పరిష్కరించేందుకు సమాయత్తం అవతుంటే..కూసుమంచి మండలంలోని అజ్మీరా హీరామన్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని భగవాన్ తండాలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో తండా వాసులకు తాగునీరు అందించే వాటర్ ట్యాంకు నిర్వహణ దారుణంగా ఉందనిది తేటతెల్లం అవుతుందిఅస్తవ్యస్థంగా ట్యాంకు నిర్వహణ.ప్రతినెల మూడు సార్లు ట్యాంకు క్లీనింగ్ చేయాల్సి ఉంది. కానీ భగవాన్ తండా ట్యాంకు పరిసరాలు చూస్తే కనీసం పంచాయతీ కార్యదర్శికానీ, సిబ్బంది కానీ ట్యాంకు వంక కన్నెత్తి కూడా చూడట్లేదనేది కళ్లకు కొట్టొచ్చినట్లుకనపడే సత్యంగా గోచరిస్తోంది. ట్యాంకు పరిసరాలు ముళ్లపొదలతో, పిచ్చితీగలతో అల్లుకుని పోయి ఉండడం, ట్యాంకు పైకి ఎక్కేందుకు ఏర్పాటు చేసిన మెట్లుకనిపించకుండా అల్లుకున్న తీరు పంచాయతీ కార్యదర్శికి పనికి నిదర్శనంగా కనిపిస్తుంది. ట్యాంకు కిందనే ఈ దుస్థితి ఉంటే ఇక ట్యాంకు లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతుంఅధికారుల పర్యవేక్షణ లోపం.మండలకేంద్రానికి దగ్గరగా ఉన్న గ్రామాలలోనే పరిస్థితి ఇలా ఉంటే..దూరప్రాంతాలలో ఉన్న గ్రామాలలో సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదంతా మండల అధికారుల పర్యవేక్షణ లేకనే గ్రామాలలో ఈ పరిస్థితి దాపురించిందని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇకనైనా మండల అధికారులు గ్రామాలలో కిందిస్థాయి సిబ్బందిపై నిరంతరం పర్యవేక్షణ చేసి ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు




## ఉద్యోగుల సంక్షమం కోసం సంఘాలు పని చేయాలి



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 05, తరంగాలు : ఉద్యోగుల సంక్షమం కోసం ఉద్యోగ సంఘాలు పని చేయాలని టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శులు గాదె వేణుగోపాల్, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, జాయింట్ సెక్రటరీ సునీత నాయర్లు అన్నారు.సోమవారం వర్ధన్నపేట పట్టణ కేద్రంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అసోసియేషన్ అధ్యక్షులు సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కాంట్రాక్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగలకు ప్రభుత్వం భద్రత కల్పించాలని, వేతనాలు సకాలంలో చెల్లించాలని కోరారు. ఉద్యోగులు ప్రజల సంక్షమం కోసం ప్రభుత్వం ద్వారా సేవలు అందించే వారుదులని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జవోస్ జిల్లా కార్యదర్శి భాను ప్రకాష్, వర్ధన్నపేట అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి రవికుమార్, విజేందర్, టి గణేష్, ఏరియా ఆసుపత్రి స్టాప్ నర్సు అరుణోదయ, యాకుబ్, ఎండి సలీం, శంకర్ నాయక్, వర్ధన్నపేట కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ మండల అధ్యక్షుడు కొండేటి మధు, కార్యదర్శి దడిగ లక్ష్మణ్, కొండేటి భాస్కర్, వినోద, స్వాతి, రాజ్యాలక్ష్మి, దివ్య,స్వాతి, శైలజ, అరుణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది

**యూరియా పంపిణీ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 5 తరంగాలు : జిల్లాలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం కొనిజర్ల మండలం పెదగోపతి, చింతకాని మండలం నాగిలిగొండ లలో ఏర్పాటుచేసిన యూరియా పంపిణీ కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. యూరియా నిల్వ, రైతులకు యూరియా సరఫరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 185 యూరియా పంపిణీ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. పంపిణీ కేంద్రాలకు వచ్చిన రైతులకు టోకెన్లు అందజేసి, యూరియా పంపిణీ చేస్తున్నట్లు, రైతులకు పంపిణీ కి కావాల్సిన యూరియా జిల్లాలో అందుబాటులో ఉన్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

**-ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో ఉండొద్దు- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ ప్రతినిధి, జనవరి 05,తరంగాలు: : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులను సత్వర చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తుల పరిష్కార స్వభావాలను వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. రిమార్కులు లేకుండా దరఖాస్తులను క్లోజ్ చేయరాదన్నారు. అర్జీలు అధికశాతం పెండింగ్లో ఉన్న తహశీల్దార్లు, గ్రేటర్వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శాఖలు పరిష్కానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు తనిఖీ సందర్భంగా అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలన్నారు. అదేవిధంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో అతి తక్కువ శాతంగా ఉందని మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టిసారించి బిఎల్ఓలు, ఆర్పీలు డోర్టు డోర్ వెళ్లి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంను వేగవంతంకు చర్యలు చేపట్టానలన్నారు. నలభై సంవత్సరముల పైబడిన, నలభై సంవత్సరముల లోపు వయస్సు కలిగిన వారి కుటుంబ సభ్యుల వివరాలతో 2002 ఓటర్ల జాబితా 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 153 వినతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కన్నం నారాయణ, రాథోడ్ రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



## హమాలీ కూలి కార్మికుల రేట్లను తక్షణమే పెంచాలి ఐఎఫ్టియు డిమాండ్

**తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఉ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్**

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,జనవరి. 0 5, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న హమాలీ కూలి కార్మికుల కూలి రేట్లు తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ, సోమవారం కేసముద్రం మార్కెట్ నుండి పూలే సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఓలం కృష్ణమూర్తి కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఇప్పటికే 8 డిసెంబర్ 2025 న కేసముద్రం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఓలం ప్రభు కిరణ్ కి డిమాండ్ నోటీసు అందజేసిన విషయం గుర్తు చేస్తూ, ఇది రెండవ వినతిపత్రమని తెలిపారు. పెంచవలసిన సమయం ముగిసినందున, హమాలీ కార్మికుల కూలి రేట్లపై తక్షణమే చర్చలు జరిపి నూతన వేతన ఒప్పందం (అగ్రిమెంట్) చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెకు వెళ్లక తప్పదని హెచ్చరించారు.ఈ




కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు మిట్టగడుపుల వెంకన్న, హమాలీ యూనియన్ కేసముద్రం మున్సిపాలిటీ అధ్యక్షులు బండి రాజు, కోశాధికారి ఆంబోతు నరేష్, కూలి యూనియన్ నాయకులు తార, మంజుల, సాంబలక్ష్మి, శోభ, హేమి, నీల, ఎల్లమ్మ, బీహార్ కార్మికుల కమిటీ అధ్యక్షులు హరిలాల్, సభ్యులు సోహన్, చందన్ కుమార్, జోగేందర్, చంచల్, మనీష్, రామాజీ, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ డా. శబరీష్ను కలసిన పదోన్నతి పొందిన ఎస్.ఐ



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, జనవరి. 0 5, తరంగాలు:మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ లో విధులు నిర్వహిస్తున్న షేక్ ఇమామ్, ఏఎస్ఐ, సబ్ఉఇన్స్పెక్టర్ (సివిల్) గా పదోన్నతి పొందిన సందర్భంగా, జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన అధికారులను అభినందించారు.పాదోన్నతి లో వీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు కేటాయించడం జరిగింది.

# అర్వణపల్లి చేరిన ఎస్సారెస్పీ జలాలు

**అర్వణపల్లి చేరిన ఎస్సారెస్పీ నాల్ నీటిలో పసుపు, కుంకుమ చల్లుతున్న -గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ వీరస్వామి**



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,జనవరి. 0 5, తరంగాలు:కేసముద్రం: ఎస్సారెస్పీ కాలువ చివరి భూములకు నీరందించాలన్న ఆశయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. యాసంగి పంటలకు గాను శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి నేరుగా కాకతీయ మెయిన్ గీసుకొండలోని కాలువ ద్వారా డీబీఎం-40 ఎస్సారెస్పీ కాలువ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటితో పరవళ్లు తొక్కింది. గూడూరు మండలంలోని గుండెంగ, గాజులగట్టు, తీగలవేణి గ్రామల మీదుగా కేసముద్రం మండలంలోని అర్వణపల్లి చెరువులు, కుంటల్లోకి ఎస్సారెస్పీ_నాల్ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు వచ్చి చేరుతోంది. యాసంగిలో చివరి గ్రామాలకు నీరందించేందుకు ప్రభుత్వ ముఖ్యసల హాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఎంపీ పోరిక బలరాంనాయక్లు చొరవతో కేసముద్రం మండలంలోని పలు గ్రామాలకు ఎస్సారెస్పీ_నాల్ ద్వార నీరు వచ్చిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మొదట సారి ప్రభుత్వం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, స్వగ్రామంలో ఊరు చెరువు లోకి ఎస్సారెస్పీ నీరు అందడంతో గ్రామస్తులు హార్షం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ విరస్వామి , ఉపసర్పంచ్ కంచ రాధికా శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామగోని సారయ్య, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, గంధసిరి వెంకటద్రి చీర భద్రయ్య,వార్డ్ మెంబెర్ చీర బుచ్చివీరం, తగురు వెంకటనర్సు, సాయిబాబా, బీరయ్య తదితరులు పాలుగోన్నారు


## సైబరాబాద్ సీపీ ని కలిసిన టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్




హైదరాబాద్, జనవరి 05,తరంగాలు : సైబరాబాద్ సీపీ డా. రమేష్ రెడ్డి ని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారంసైబరాబాద్ పోలీస్ కమీషనర్ డా. రమేష్ రెడ్డి ని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం సీపీ కి శుభాకాంక్షలు తెలిపారు.

# రాంగ్ రూట్ డ్రైవింగ్‌కు నో చెప్పాలి

**- వరంగల్ పోలీసుల కీలక హెచ్చరిక- ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న తప్పుదారి ప్రయాణం- నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు**



వరంగల్, జనవరి 5 (తరంగాలు ప్రతినిధి):
నగరంలో పెరుగుతున్న రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై వరంగల్ పోలీసులు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. తప్పుదారి ప్రయాణం ప్రమాదాలకు దారితీస్తుందని, అమాయకుల ప్రాణాలకు ముప్పుగా మారుతుందని పోలీసులు స్పష్టం చేశారు. రోడ్డు భద్రతే ప్రథమ లక్ష్యంగా 'సేఫ్టీ ఫస్ట్, లైఫ్ ఫస్ట నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని పోలీసులు తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, కార్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి తప్పుదారిలో ప్రయాణించిన వారిపై భారీ జరిమానాలు విధించడమే కాకుండా చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు సరైన దిశలోనే




వాహనాలు నడిపి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని పోలీసులు పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు. రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరి బాధ్యత అవసరమని వరంగల్ పోలీసులు తెలిపారు.తప్పుదారి ప్రయాణానికి నో చెప్పి, సరైన దిశను అనుసరించి, సురక్షతంగా ప్రయాణించి ప్రాణాలను కాపాడుకుందాం అని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు రండి

**సీఎం రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన మంత్రి సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వరంగల్ ప్రతినిధి, జనవరి 05,తరంగాలు: హైదరాబాద్ అసెంబ్లీ లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఛాంబర్ లో ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలుఉ2026 సందర్భంగా (ఈ నెల 11 నుంచి 18 వరకు జరిగే బ్రహ్మోత్సవాల ) ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల మరియు పౌర సంబంధాల శాఖ అండ్ ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అటవీ, దేవాదాయ, ధర్మాదాయ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షమ శాఖల మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ తో






కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్యమంత్రి ని బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారతొలుత మంత్రి సురేఖ స్వామి వారి శేషవస్త్రాన్ని సీఎంకి అందజేయగా, ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో సీఎం ను ఆశీర్వదించి, స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఈవో సుధాకర్, అర్చకులు నరేష్, శ్రీనివాస్, నందనం గ్రామ సర్పంచ్ జెట్టబోయిన రాజు, మహమ్మద్ చోటే, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనతోనే గ్రామాల అభివృద్ధి

**బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ హెూలీ నాయక్**



నర్సింహులపేట, జనవరి 05 తరంగాలు అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని డోర్నకల్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు.నర్సింహులపేట మండలం జగ్గు తండా గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ హెూలీ నాయక్ సోమవారం హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే హస్తం కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు ందన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షమ పథకాలు ఇక్కడ అమలవుతున్నాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి నాయకులకు, కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, గోపతండ సర్పంచ్ రాజేందర్, ఉప సర్పంచ్ రవి, శంకర్ నాయక్, దేవిలాల్, ఆకాష్ తదితరులు ఉన్నారు

## ఎంజాయ్ మెంట్ సర్వే ఆధారంగా రైతులకు యూరియా పంపిణీ చేయాలి..



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,జనవరి,05 తరంగాలు: మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామ సర్పంచ్ ధారావత్ యమున- సుమన్ నాయక్, క్యాంపు తండా సర్పంచ్ ధరావత్ కైక, నారాయణపురం మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారు ఉమ్మడి నారాయణపురం గ్రామపంచాయతీ పరిధి క్యాంపు తండా, పిక్ల తండా, గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 500 మంది రైతులు 1000 ఎకరాల్లో పంట సాగు చేసుకుంటున్నారని, రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు లేక రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న యూరియా పంపిణీ అందడం లేదని, యాసంగి పంట మొక్కజొన్న వరి సాగు చేసుకుంటున్నారని మా గ్రామ రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ఆధారంగా యూరియా పంపిణీ చేయాలని , వానకాలం పంట సమయంలో ఎంజాయ్మెంట్ సర్వే ఆధారంగా యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేశారని, ప్రస్తుతం రైతులు యూరియా బస్తాల పట్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని నారాయణపురం సమీపంలోని క్యాంపు తండా తెలంగాణ ఆగ్రోస్ రైతుసేవ కేంద్రానికి 100 టన్నుల యూరియాను కేటాయించి మా గ్రామ రైతులకు యూరియా తక్షణమే మా గ్రామ భూ సమస్యను కూడా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాటోత్ సరిత- వెంకన్న ఉన్నారు

## పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మరిపెడ, : పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం మరిపెడ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్న భోజనం విరామ సమయంలో మండల విద్యా వనరుల కేంద్రం ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టియు రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.ఈ అధ్యక్షులు గుగులోత్ అర్జున్, సంఘ బాధ్యులు దోమల లింగన్న, రాంమోహన్, దత్తప్రసాద్, యాకయ్య, కరుణాకర్, సరోజ, వెంకన్న, నర్సిరెడ్డి,లెనిన్, వెంకన్న, విజయ్ కుమార్, వెంకటయ్య, రవి, నామ, శ్రీను, భీమా, నర్సిరెడ్డి, నివేదిత, రాజకుమారి, మురళి, విశ్వనాథం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా భూకొలతదారుల

# సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

వరంగల్ ప్రతినిధి,జనవరి 05, తరంగాలు:వరంగల్ జిల్లా అనుమతి పొందిన భూకొలతదారుల 2025 సంఘం ఎన్నికలు న్యాయ సలహాదారులు గోనె విజయ్ రెడ్డి, బర్ల పూర్ణచందర్ పర్యవేక్షణలో రంగశాయి పేట లోని ఓ కార్యాలయలంలో జనవరి నాలుగో జరిగింది. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా దేవునూరి రాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రంగు శివ, ఉపాధ్యక్షుడిగా జినికిరి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గజవెల్లి ప్రదీప్, వరంగల్ విభాగం సమన్వయకర్తగా మామిడాల సాయి రామ్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా బొమ్మెర రమ, మరుపట్ల ఏకాంబరం, కోశాధికారిగా ధర్మసోత్ కిరణ్, సలహాదారుగా ఆవునూరి శివ కుమార్, మహిళా విభాగం సమన్వయకర్తగా బలుగురి దీపిక, నర్సంపేట విభాగం సమన్వయకర్తగా పెంతల విష్ణు ఏకగ్రీవంగా ఎన్నికవగా, పదమూడు మండలాలకు పదమూడు మంది సమన్వయకర్తలు బాధ్యతలు స్వీకరించారు. ఎన్నిక అనంతరం



దేవునూరి రాజు మాట్లాడుతూ త్వరలో డెబ్బై గ్రామాల్లో పునః భూకొలతలు నిర్వహిస్తామని, ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలిపారు. సభ్యులందరూ ఐకమత్యంతో సాగుతూ భూకొలతదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

**25కిలోల బియ్యం అందజేసిన-బీజేపీ నాయకులు అడుప రాజు**



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 05,తరంగాలు : మృతురాలి కుటుంబానికి బిజెపి నాయకులు ఆడుప రాజు 25 కిలోల బియ్యం పంపిణీ చేసి అండగా నిలిచారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కడమంచి స్వరూప ఇటీవల మృతి చెందింది. సోమవారం బిజెపి నాయకులు ఆడుప రాజు సహకారం తో బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

## నర్సంపేట ప్రభుత్వ జూనియర్

# కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

**శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల-ఏఐఎఫ్డిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**




నర్సంపేట, జనవరి 05,తరంగాలు : నర్సంపేట పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని ఏఐఎఫ్డిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ డా. సత్య శారద కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎ ఐ ఎఫ్ డి ఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య)జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జన్ను రమేష్, చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని పెచ్చులు ఊడిపోయి శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని వారు అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు. అదేవిధంగా 2018లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని వారు కోరారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గదులు సరిగా లేక విద్యార్థులు ఇరుకుగా కూర్చుంటున్నారని అన్నారు. సాంఘిక సంక్షమ వసతి గృహాలు మరియు గురుకుల పాఠశాలలు అద్దె భవనంలో నడుస్తున్నాయని వాటికి సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ప్రత్యేకంగా మహిళలకు హాస్టల్ నిర్మించి వసతి కల్పించాలని కోరారు. లేనియెడల ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెనీష్, నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు

## 50 కిలోల బియ్యం సహాయం చేసినమాజీ సర్పంచ్ నేనావత్ హనుమాన్ రాథోడ్ ఆర్థిక సాయం



కల్వకుర్తి. జనవరి 5. తరంగాలు ప్రతినిధి
తలకొండపల్లి మండల కేంద్రంలోని నర్సంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన సోదరుడు పోలే సాలయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో అకాల మరణం చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న నర్సంపల్లి మాజీ సర్పంచ్ నేనావత్ హనుమాన్ రాథోడ్ సాలయ్య మరణాన్ని చింతిస్తూ పోలే సాలయ్య కుటుంబ సభ్యులకు కలిసి సానుభూతిని తెలియజేస్తూ ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ వారికి దశదిన కార్యక్రమానికి 50 కిలోల బియ్యాన్ని తమ వంతు సహాయంగా కుటుంబ సభ్యులను పరామర్శించి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర. సభ్యుడు డాక్టర్ వెంకటయ్య, కామెళ్ళ బుచ్చయ్య,కూన సంజీవయ్య, కూన అనిల్, కిన్నెర లాలయ్య, కిన్నెర మహేష్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను త్వరితంగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం



హనుమకొండ ప్రతినిధి, జనవరి 05, తరంగాలు కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను త్వరితంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లోని శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీ వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవార్లను జిల్లా కలెక్టర్, అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు ఆశీర్వచనం అందించారు.ఈ సమావేశంలో దేవాదాయ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ, విద్యుత్, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరగనున్న కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల( జాతర) ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారని పేర్కొన్నారు.



ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖలతో పాటు అదనంగా కావాల్సిన ఏర్పాట్లను చేస్తామన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివార్లను భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శించుకునేందుకు ఏర్పాట్లు ఉండాలన్నారు. పటిష్ట బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలన్నారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, జంగిల్ క్లియరెన్స్ చేయాలన్నారు. రాత్రి సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా సరిపోను విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భక్తులకు వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. చుట్టుపక్కల ఉన్న స్థలాలను గుర్తించి పార్కింగ్ ఏర్పాటు చేసేందుకు దేవాదాయ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అన్నారు. వివిధ శాఖల ఏర్పాట్లను తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సునీత మాట్లాడుతూ కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయానికి రంగులు వేయించామని, భక్తులు స్వామివార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతర నేపథ్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ సిద్ధమల్ల రమ, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి రమాకాంత్, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ ఆత్మారామ్, ఆర్టీసీ డిఎం అర్పిత, ఎస్సై రాజు, ఆర్ అండ్ బి డీఈ గోపికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆటలతో ఆనందంగా జీవించాలి

రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఇండోర్ గేమ్స్ ప్రాంగణాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు

### రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఇండోర్ గేమ్స్ ప్రాంగణాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 5 తరంగాలు : రిటైర్డ్ ఉద్యోగుల ఆనందమయ జీవితం కోసం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ కార్యాలయంలో ప్రత్యేకించిన ఒక ఇండోర్ గేమ్స్ ప్రాంగణాన్ని సంఘ రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు తో కలిసి సీనియర్ మోస్ట్ సంఘ నాయకులు వేగినాటి లక్ష్మయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు తమ జీవిత చరమాంకంలో వివిధ రకాల గేమ్స్ తో స్నేహితులతో కలిసి ఆనందమైన జీవితాన్ని గడపాలని అందుకు పెన్షనర్ల కోసం ప్రత్యేకించి వివిధ రకాల ఆటలు ఆడుకొనుటకు ఒక ప్రత్యేక ప్రాంగణాన్ని ప్రారంభించిన జిల్లా శాఖకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ జిల్లాలో పెన్షనర్ల కోసం మెట్ట మెదటిసారిగా ఒక ప్రత్యేక క్రీడా ప్రాంగణాన్ని నెహ్రూ నగర్ లోని జిల్లా కార్యాలయంలో ప్రారంభించడం ఆనందంగా ఉందని రిటైర్డ్ ఉద్యోగులంతా తమ విరామ సమయాన్ని ఆటపాటలతో ఇక్కడే ప్రత్యేకించినా గ్రంథలయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. జనవరి 9న స్వర్ణ భారతి కళ్యాణమండపంలో పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమంలో జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..నగర మేయర్ పునుకొల్లు నీరజ జిల్లా కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ట్రెజరీ



డిప్యూటీ డైరెక్టర్ వై శ్రీనివాస్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జై ని మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ రామారావు మెడికల్ సూపరిండెంట్ నరేందర్ వెల్నెస్ సెంటర్ డాక్టర్ నారాయణ మూర్తి తో పాటు జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు పెన్షనర్స్ సీనియర్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు తో పాటు ఇతర జిల్లాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.రిటైర్డ్ ఉద్యోగుల అక్రమ అరెస్టు ఖండన. 2024 మార్చి నుండి రిటైర్ అయిన పెన్షనర్లు తమ ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు వారు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వందలాది మంది రిటైర్డ్ ఉద్యోగులను హైదరాబాదులో అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లో ఉంచారు. పెన్సిలర్ల అక్రమ అరెస్టులను సంఘం తీవ్రంగా ఖండిస్తుందని వెంటనే గత 20 నెలలుగా పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని హైకోర్టు తీర్పులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ కార్యదర్శి జనార్ధన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్ రావు ఉపాధ్యక్షులు దుర్గాదేవి సుగుణ రాజేంద్రన్ జానయ్య కాజా మొయినుద్దీన్ బసవరావు రమేష్ రాధాకృష్ణ నాగేశ్వరరావు తోపాటు ఖమ్మం నగర నాయకులు పాల్గొన్నారు



### పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులకు రూ.2 లక్షల 75 వేల 600 అందజేత.




చెన్నారావుపేట జనవరి 5 తరంగాలు

చెన్నారావుపేట, జనవరి 5 పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులకు గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ 3వ వార్డు వాసులు,దాతలు,దయార్థ హృదయులు ఫోన్ పే,గూగుల్ పే ద్వారా అందించిన మొత్తం 2 లక్షల 75 వేల 620 రూపాయలను ఆర్థిక సహాయంగా సోమవారం అందజేశారు. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన పల్లాటి సబిత విద్యుత్ షాక్ తో ఇటీవల మృతి చెందింది. ఆమె మృతితో ఇద్దరు చిన్నారులు దేవిక, సహస్రలు పెద్ద దిక్కును కోల్పోయారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి రూ.65 వేల 800, గ్రామ 3వ వార్డు వాసులు రూ.72 వేల 116, గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, దాతలు,దయార్థ హృదయులు, మిత్రులు, బంధువులు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పంపిన 1 లక్ష 37వేల 704 రూపాయలు మొత్తం 2 లక్షల 75 వేల 620 రూపాయలను చిన్నారుల కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందించారు. ఇప్పటివరకు పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులు సహస్ర, దేవికలకు మొత్తం 4 లక్షల 24 వేల 500 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించినట్లు తెలిపారు.లింగాపురం గ్రామంలో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలు ఆర్థిక సహాయం అందించారు.ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి వారి కుటుంబ సభ్యులు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ఖమ్మం బీ.ఆర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్

**మంత్రి తుమ్మల నాయకత్వానికి జై కొట్టిన కార్పొరేటర్లు**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 5 తరంగాలు : ఖమ్మం టిఆర్ఎస్ పార్టీకి ఐదుగురు కార్పొరేటర్లు బిగ్ షాక్ ఇచ్చారు. బీ.ఆర్.ఎస్ పార్టీ నుంచి 5 గురు మహిళా కార్పొరేటర్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మంత్రి తుమ్మల నాయకత్వంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 12 వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మి, 25 వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, 32 వ డివిజన్ కార్పొరేటర్ డోనవన్ సరస్వతి, 40.వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ , 55 వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆధునిక ఖమ్మం రూపశిల్పి తుమ్మల నాగేశ్వరరావు సమర్ధవంతమైన నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఖమ్మం నగరాన్ని ప్రగతి బాటలో నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు పార్టీ మారిన కార్పొరేటర్లు.

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకోసం చర్యలు తీసుకోవాలి

పాలేరు ఆర్సీ, జనవరి 5 (తరంగాలు) : అబశ్రీశ్రీ కూసుమంచి మండలకేంద్రంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లానాయకులు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సోమవారం మండల నాయకులు మంద చంద్రశేఖర్ గౌడ్, అడపాశివ, దామళ్ల కోటి తదితరులతో కలిసి ఉపేందర్ రెడ్డి జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. ఆయన భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పునాదులు వేశారని, అలాంటి మహనీయుని కాంస్య విగ్రహం ఏర్పాటుకు తమకు అనుగుణమైన స్థలం కేటాయించి సహకరించాలని కోరారు. కూసుమంచి మండలకేంద్రంలో ప్రస్తుతం ఉన్న అంబేద్కర్ విగ్రహం పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ వెంట ఉందని, అక్కడ పోలీస్ స్టేషన్ కు వచ్చే



వాహనాల పార్కింగ్ వల్ల మరుగు ఏర్పడి మూత్ర విసర్జనకు కేంద్రంగా మారిందని, మహనీయుని వర్థంతి, జయంతి, తదితర దినాలలో స్మరించుకుందామని వెళ్లేందుకు కనీసం దారికూడా ఉండడంలేదని వినతిలో పేర్కొన్నారు. ఈ కాంస్య విగ్రహం తమ సొంతనిధులతో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వినతి పత్రం అందించినవారిలో గుండా ఉపేందర్ రెడ్డితో పాటు, మంద చంద్రశేఖర్ గౌడ్, అడపా శివ, దామళ్ల కోటి తదితరులు పాల్గొన్నారు



### పల్లార్గూడలో ఉచిత మెగా వైద్య శిబిరం

సంగెం జనవరి 5తరంగాలు: మండలంలోని పల్లార్గూడ గ్రామంలో ఎన్ ఎస్ ఎస్, సిబిఐటి వారి ఆధ్వర్యంలో, తెలంగాణ పోలీస్ అకాడమీ డిసిపి మధుకర్ స్వామి మార్గనిర్దేశంలోభారీ స్థాయిలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడింది.ఈ వైద్య శిబిరంలో హైదరాబాద్‌కు చెందినయశోద హాస్పిటల్, అగర్వాల్ హాస్పిటల్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, శ్రీ చక్ర హాస్పిటల్, కూరపాటి లాప్రోస్కోపీతదితర ప్రముఖ హాస్పిటల్స్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్య బృందం పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా ుందులు పంపిణీ చేశారు. పల్లార్గూడ, విఆర్ఎల్ తండా, పోచం పోచమ్మ తండా, పరిసర గ్రామాల నుండి సుమారు 600 మంది ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యంతో పాటు మందులు అందజేసినందుకు నిర్వాహకులకు పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలోపల్లార్గూడ గ్రామ సర్పంచ్ గుగులోతు సరోజన,విఆర్ఎన్ తండా సర్పంచ్ గుగులోతు వెన్నెల,పోచమ్మ తండా గ్రామ సర్పంచ్ బానోతు నరసింహ,విధాత స్కూల్ కరస్పాండెంట్ సింగారపు లక్ష్మణ్,పల్లార్గూడ గ్రామ ఉపసర్పంచ్ బొమ్మ కోటేశం, మాజీ ఎంపీపీ క్నర్ల సదానందం,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

### కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా దేరంగుల శేఖర్.



కల్వకుర్తి.జనవరి 5 తరంగాలు ప్రతినిధి

చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ న్యాయ,మానవహక్కుల,సమాచార హక్కు)లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా న్యాయవాది దేరంగుల శేఖర్ ను నియమిస్తూ పి.సి.సి.లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా దేరంగుల శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడిగా చురుకైన పాత్ర చేపట్టి ఉస్మానియావిశ్వవిద్యాలయంలో న్యాయవాద వృత్తిలో పట్టా పొంది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేసిన సేవలను గుర్తించి తనను కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా నియమించారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా తన నియమాకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,ఎంపి మల్లురవి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అభినందించిన వంశీచంద్ రెడ్డికాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన దేరంగుల శేఖర్ సోమవారం సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా శేఖర్ నుశాలువాకప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్,కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పుస్తకాల రాహుల్, తక్కళ్ళపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# 2026: శ్రీలంకలో బంగ్లాదేశ్ మ్యాచ్‌లు?

భారత్‌తో రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నందున బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఆ దేశ క్రికెట్ బోర్డు (దీజదీ)కి కీలక సూచనలు చేసింది. 2026 టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లా.. భారత్‌లో ఆడాల్సిన మ్యాచ్‌ల వేదికలను శ్రీలంకకు తరలించాల్సిందిగా ఐసీసీని అభ్యర్థించాలని సూచించింది. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ధ్రువీకరించారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ కి అధికారికంగా తెలియజేయాలని, టోర్నమెంట్‌లో బంగ్లాదేశ్ మ్యాచ్‌లకు ప్రత్యామ్నాయ వేదికగా శ్రీలంకను ప్రతిపాదించాలని తాత్కాలిక ప్రభుత్వం బీసీబీని ఆదేశించినట్లు నజ్రుల్ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టారు. 'క్రీడా మంత్రిత్వ శాఖకు ఇంఛార్జి సలహాదారుగా, ఈ మొత్తం విషయాన్ని లిఖితపూర్వకంగా ఐసీసీకి వివరించాలని క్రికెట్ కంట్రోల్ బోర్డుని ఆదేశించాను. ఒక బంగ్లాదేశ్ క్రికెటర్ (ముస్తాఫిజుర్ రెహమన్)తో కాంట్రాక్ట్ పొందినప్పటికీ భారత్‌లో (ఐపీఎల్) ఆడలేకపోతే.. టీ20 ప్రపంచ కప్ ఆడటానికి బంగ్లాదేశ్ జాతీయ జట్టు భారత్‌కు ప్రయాణించడం సురక్షితంగా ఉండదని బోర్డు స్పష్టం చేయాలి. ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్ మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహించాలని అధికారికంగా అభ్యర్థించాలని ఆదేశించాను' అని నజ్రుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారఅయితే, టోర్నీ ఆరంభానికి నెల రోజుల సమయయే ఉండటంతో వేదికలను మార్చడం అసాధ్యమని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. 'ఒకరి ఇష్టానుసారం మీరు వేదికలను మార్చలేరు. ప్రయాణపరంగా బుక్ అయ్యాయి. టోర్నీలో లీగ్ దశలో ప్రతిరోజు మూడు మ్యాచ్‌లు ఉంటాయి. ఇందులో ఒకటి శ్రీలంకలో జరుగుతుంది. బ్రాడ్‌కాస్టింగ్ విషయంలోనూ సమస్యలొస్తాయి. కాబట్టి.. మ్యాచ్‌ల తరలింపు అనేది అనుకున్నంత ఈజీ కాదు' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్‌నకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న సంగతి తెలిసిందే. గ్రూప్ స్టేజ్‌లో బంగ్లాదేశ్ ఆడాల్సిన నాలుగు మ్యాచ్‌లను భారత్‌లోనే షెడ్యూల్ చేశారు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఫిబ్రవరి 7న వెస్టిండీస్, 9న ఇటలీ, 14న ఇంగ్లాండ్, 17న వాంఖడేలో నేపాల్‌తో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస దాడుల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ (ళూు) 2026 మినీ వేలంలో రూ.9.2 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖశీశ్రీ‌ఎఝ్ఞు ఖఅఱఅస్త్రష్ట్ర =ఱఎవతీం) కొనుగోలు చేసింది.



# ముగింపులో మురిపించేదెవరో?

సిడ్నీ: యాషెస్ ఫలితం చాలా ముందుగానే తేలిపోయినప్పటికీ.. సిరీస్‌లో చివరి టెస్టు ఆసక్తి రేకెత్తిస్తోంది. 0-3తో ఆస్ట్రేలియాకు సిరీస్‌ను కోల్పోయాక, నాలుగో టెస్టులో అనూహ్య విజయం సాధించిన ఇంగ్లాండ్.. మరో విజయంతో యాషెస్‌ను గౌరవప్రదంగా ముగించాలనే లక్ష్యంతో చివరిదైన అయిదో టెస్టులో బరిలోకి దిగుతోంది. సిడ్నీలో జరిగే ఈ మ్యాచ్‌లో గెలిచి సొంతగడ్డపై తన ఆధిపత్యాన్ని చాటాలని కంగారూ జట్టు చూస్తోంది. మెల్‌బోర్న్‌లో నాలుగో టెస్టు రెండు రోజుల్లోనే ముగిసిపోవడంపై విమర్శల నేపథ్యంలో సిడ్నీ పిచ్ సమతూకంతోనే ఉండొచ్చు. మామూలుగానే ఇక్కడి పిచ్ బ్యాటర్లకు ఎక్కువ అనుకూలిస్తుంది. ఆస్ట్రేలియాలోని మిగతా వేదికల స్థాయిలో పేసర్ల ప్రభావం ఉండదు. మరి సిరీస్‌లో ఇప్పటిదాకా ఆశించిన స్థాయిలో రాణించని ఇంగ్లిష్ బ్యాటర్లు ఈ మ్యాచ్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తారో చూడాలి. ఇంగ్లాండ్ పేసర్ గస్ అట్కిన్సన్ గాయపడ్డ నేపథ్యంలో మాథ్యూ పాట్స్ ఈ మ్యాచ్‌లో తుది జట్టులో ఆడే అవకాశాలున్నాయి.సిడ్నీ వికెట్ నుంచి స్పిన్నర్లకూ సహకారం ఉంటుంది. ఈ నేపథ్యంలో స్పిన్నర్ షోయబ్ బషీర్‌కు కూడా జట్టులో చోటు కల్పించినప్పటికీ.. అతణ్ని ఆడించడం సందేహమే. స్పిన్ ఆల్‌రౌండర్లు విల్ జాక్స్, జాకబ్ బెతెల్‌లను ఇంగ్లాండ్ ఉపయోగించుకోనుంది. రెండో టెస్టులో సెంచరీ కొట్టడం తప్పితే.. మిగతా మ్యాచ్‌ల్లో విఫలమైన సీనియర్ బ్యాటర్ జో రూట్ నుంచి ఇంగ్లాండ్ పెద్ద ఇన్నింగ్స్ ఆశిస్తోంది. హ్యారీ బ్రూక్, బెన్ డకెట్ కూడా నిలకడ అందుకోవాల్సిన అవసరముంది. జోష్ టంగ్, బ్రైడన్ కార్స్ ఫామ్‌లో ఉన్నారు. మరోవైపు స్టీవ్ స్మిత్ సారథ్యంలోని ఆస్ట్రేలియా జట్టుకు ప్రధాన పేసర్ మిచెల్ స్టార్క్ అతి పెద్ద బలం. అతనీ సిరీస్‌లో 17.42 సగటుతో 26 వికెట్లు పడగొట్టి రెండు. అతణ్ని ఎదుర్కోవడం ఇంగ్లిష్ బ్యాటర్లకు కఠిన సవాలుగా మారుతోంది. కమిన్స్, హేజిల్‌వుడ్ అందుబాటులో లేనప్పటికీ.. మైకేల్ నీసర్, స్కాట్ బోలాండ్, జే రిచర్డ్‌సన్‌ల రూపంలో ప్రత్యామ్నాయ బౌలర్లు మెరుగైన ప్రదర్శనే చేస్తున్నారు.

## మా వేదికలు మార్చండి..
# ఐసీసీకి బంగ్లా క్రికెట్ బోర్డు లేఖ



: బంగ్లాదేశ్‌తో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆ దేశ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్ ను ఐపీఎల్ ఆడకుండా బీసీసీఐ చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బంగ్లా క్రికెట్ బోర్డు(దీజదీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఐసీసీకి లేఖ రాసింది. త్వరలో భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యంలో జరిగే టీ20 ప్రపంచకప్‌లో తమ జట్టు ఆడే మ్యాచ్‌ల వేదికలను మార్చాలని అందులో కోరింది. ప్రస్తుత పరిస్థితుల్లో తమ ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది"ప్రస్తుత పరిస్థితిని క్షణ్ణంగా సమీక్షించాం. భారత్‌లో బంగ్లా ఆటగాళ్ల భద్రతపై ఆందోళనలను తీసుకున్నారు" అని బీసీబీ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే.. బీసీబీ అభ్యర్థనపై ఐసీసీ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్‌నకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. బంగ్లాదేశ్ గ్రూప్ జలో ఉంది. ఇందులో భాగంగా నాలుగు లీగ్ మ్యాచ్‌ల్లో మూడింటిని కోల్‌కతా వేదికగా.. మరో మ్యాచ్‌ను ముంబయి వేదికగా ఆడాల్సి ఉందిమరోవైపు ఐపీఎల్ లో ఆడేందుకు ముస్తాఫిజుర్ రెహమాన్‌కు ఇచ్చిన నిరభ్యంతర పత్రాన్ని(చీూజ)ని బీసీబీ రద్దు చేసింది.

# విజయ్ హజారే ట్రోఫీ.. తిలక్ శతకం




హైదరాబాద్ బోణీరాజ్‌కోట్‌తిలక్ వర్మ 109 కెప్టెన్ తిలక్ వర్మ (109బీ 118 బంతుల్లో 6ఐ4, 3ఐ6) శతకం సాధించడంతో విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ బోణీ కొట్టింది. ఈ టోర్నీలో వరుసగా నాలుగు మ్యాచ్‌లు ఓడిన హైదరాబాద్.. శనివారం గ్రూప్-బి మ్యాచ్‌లో చండీగఢ్‌ను 136 పరుగుల తేడాతో చిత్తు చేసింది. మొదట హైదరాబాద్ 9 వికెట్లకు 286 పరుగులు చేసింది. తిలక్‌తో పాటు అభిరథ్ రెడ్డి (71) రాణించాడు. జగ్‌జీత్ (3/43), రోహిత్ (2/64), హర్‌తేజస్వి (2/47), విషు (2/58) హైదరాబాద్‌ను కట్టడి చేశారు. బదులుగా చండీగఢ్ 37.4 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌటైంది. సన్యమ్ (46) టాప్‌స్కోరర్. రక్షణ్ రెడ్డి (3/34), నితేశ్ రెడ్డి (2/27), మిలింద్ (2/20) ప్రత్యర్థికి కళ్లెం వేశారు. అక్షర్‌ఆంధ్ర హ్యాట్రిక్ ఓటమిఆంధ్ర ఓటమి బాట వీడట్లేదు. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఓడింది. ఆలూర్‌లో జరిగిన గ్రూప్-డి మ్యాచ్‌లో అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ ప్రదర్శన చేయడంతో 7 పరుగుల తేడాతో గుజరాత్ చేతిలో పరాజయం చవిచూసింది. మొదట గుజరాత్ 9 వికెట్లకు 318 పరుగులు చేసింది. అక్షర్ పటేల్ (130బీ 111 బంతుల్లో 10ఐ4, 5ఐ6) సెంచరీ చేశాడు. విశాల్ (70), రవి బిష్ణోయ్ (31) కూడా రాణించారు. సత్యనారాయణ రాజు (4/53), నితీశ్‌కుమార్ రెడ్డి (2/65), ఆంజనేయులు (2/45) ఆకట్టుకున్నారు. ఛేదనలో ఆంధ్ర పోరాడినా.. 311/7కే పరిమితమైంది. జ్ఞానేశ్వర్ (102బీ 125 బంతుల్లో 9ఐ4, 3ఐ6) సెంచరీ చేసినా.. జట్టును గెలిపించలేకపోయాడు. రవి బిష్ణోయ్ (3/64), అక్షర్ పటేల్ (2/27), అర్జాన్ (2/69) ఆంధ్రను దెబ్బ కొట్టారు. 5 మ్యాచ్‌ల్లో ఆంధ్రకు ఇది నాలుగో ఓటమి.హార్దిక్ విధ్వంసంహార్దిక్ పాండ్య (133బీ 92 బంతుల్లో 8ఐ4, 11ఐ6) మెరుపు శతకం సాధించినా.. రాజ్‌కోట్‌లో విదర్భతో గ్రూప్-బి మ్యాచ్‌లో బరోడా 9 వికెట్ల తేడాతో ఓడింది. మొదట బరోడా 9 వికెట్లకు 293 పరుగులు చేసింది. ఒక దశలో ఆ జట్టు 71/5తో కష్టాల్లో పడింది. ఈ స్థితిలో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన హార్దిక్.. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. ఎడాపెడా బౌండరీలు బాదాడు. స్పిన్నర్ పార్థ్ రేఖడే వేసిన 39వ ఓవర్లో అతడు విశ్వరూపం చూపించాడు. వరుసగా 6, 6, 6, 6, 6, 4తో 34 పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలోనే లిస్ట్-ఎలో తొలి శతకాన్ని అందుకున్నాడు. తొలి 66 పరుగులను 62 బంతుల్లో చేసిన హార్దిక్.. సెంచరీ చేయడానికి మరో 6 బంతులే తీసుకోవడం విశేషం. విదర్భ బౌలర్లలో యశ్ ఠాకూర్ (4/64) ఆకట్టుకున్నాడు. అమన్ (150 నాటౌట్‌బీ 121 బంతుల్లో 17ఐ4, 4ఐ6) భారీ సెంచరీ సాధించడంతో విదర్భ 41.4 ఓవర్లలో ఒక్క వికెటే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ధ్రువ్ షోరే (65 నాటౌట్) రాణించాడు.పడిక్కల్‌పడిక్కల్ జోరువిజయ్ హజారే ట్రోఫీలో దేవ్‌దత్ పడిక్కల్ సెంచరీల మీద సెంచరీలు మ్యాచ్‌లో కర్ణాటక 80 పరుగుల తేడాతో గెలిచింది. మొదట కర్ణాటక 7 వికెట్లకు 332 పరుగులు చేసింది. అభినవ్ మనోహర్ (79), రవిచంద్రన్ స్మరాన్ (60), కేఎల్ రాహుల్ (35) రాణించారు. అభిజిత్ సర్కార్ (4/40) సత్తా చాటాడు. ఛేదనలో త్రిపుర 49 ఓవర్లలో 252 పరుగులకే ఆలౌటైంది. స్వప్నిల్ సింగ్ (100) సెంచరీ చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. విజయ్ కుమార్ (3/54), శ్రేయస్ గోపాల్ (3/33) ప్రత్యర్థిని కట్టడి చేశారు. మరోవైపు ఝార్ఖండ్‌తో మ్యాచ్‌లో సంజు శాంసన్ (101బీ 95 బంతుల్లో 9ఐ4, 3ఐ6), రోహన్ కన్నుమ్మల్ (124బీ 78 బంతుల్లో 8ఐ4, 11ఐ6) శతకాలతో చెలరేగడంతో కేరళ 8 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట ఝార?ండ్ 7 వికెట్లకు 311 పరుగులు చేసింది.




# శ్రేయస్ వచ్చాడు కానీ..న్యూజిలాండ్‌తో సిరీస్‌కు జట్టు ఎంపిక

ఫిట్‌నెస్ నిరూపించుకుంటేనే చోటమళ్లీ వన్డేల్లోకి సిరాజ్‌దిలీశ్రేయస్ ఆస్ట్రేలియా పర్యటనలో తీవ్రంగా గాయపడి రెండు నెలలుగా ఆటకు దూరంగా ఉన్న భారత వన్డే జట్టు వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్.. న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ఎంపికయ్యాడు. అయితే ఈ నెల 11న ఈ మూడు వన్డేల సిరీస్ ఆరంభమయ్యే లోపు అతను ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. లేదంటే శ్రేయస్ స్థానంలో ప్రత్యామ్నాయ ఆటగాడిని జట్టులోకి ఎంపిక చేస్తారు. మెడ గాయం వల్ల దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరమైన కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. ఈ సిరీస్‌కు అందుబాటులోకి వచ్చాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి అతనే ఇన్నింగ్స్‌ను ఆరంభించనున్నాడు. విరాట్ కోహ్లి మూడో స్థానంలో ఆడతాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ వన్డే జట్టులోకి పునరాగమనం చేశాడు. గత నెల దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు అతణ్ని సెలక్టర్లు పక్కన పెట్టారురిషబ్ పంత్‌ను జట్టులోకి ఎంపిక చేస్తారా లేదా అన్న ఉత్కంఠకు కూడా సెలక్టర్లు తెరదించారు. అతడికి జట్టులో చోటిచ్చారు. వన్డేల్లో కేఎల్ రాహుల్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా కొనసాగుతుండగా.. రిషబ్ పంత్ ప్రత్యామ్నాయ కీపర్‌గా జట్టులో ఉంటున్నాడు. కానీ అతడికి తుది జట్టులో మాత్రం అవకాశం దక్కడం లేదు. గత ఏడాదంతా పంత్ ఒక్క వన్డే కూడా ఆడలేదు. టీ20 జట్టుకు పూర్తిగా దూరమైన పంత్.. టెస్టుల్లో మాత్రమే రెగ్యులర్ ఆటగాడిగా ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్లో ఫామ్ అంత గొప్పగా లేనప్పటికీ ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి సెలక్టర్లు మరో అవకాశమిచ్చారు. వచ్చే నెలలో టీ20 ప్రపంచకప్ ఆరంభం కానున్న నేపథ్యంలో ప్రధాన ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యలకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించారు. సిరాజ్‌తో పాటు పేస్ విభాగంలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణలకు అవకాశం దక్కింది. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్ స్పిన్ బాధ్యతలను పంచుకోనున్నారు. కివీస్‌తో మూడు వన్డేలు ఈ నెల 11, 14, 18 తేదీల్లో జరుగుతాయి. వడోదర, రాజ్‌కోట్, ఇండోర్ ఈ మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తాయి. అనంతరం 21 నుంచి అయిదు టీ20ల సిరీస్ జరుగుతుంది. ప్రపంచకప్‌లో తలపడే జట్టే ఈ సిరీస్‌లోనూ ఆడుతుందిసిరావిజయ్ హజారేలో అయ్యంభారత వన్డే జట్టు వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి దిగనున్నాడు. ఈ నెల 6న హిమాచల్ ప్రదేశ్‌తో మ్యాచ్‌లో అతను ముంబయికి ప్రాతినిధ్యం వహించనున్నాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపికైన శ్రేయస్.. ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సిన నేపథ్యంలో ఈ మ్యాచ్ ఆడనున్నాడు. నవంబరులో ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ కింద పడడంతో శ్రేయస్ కడుపులో తీవ్ర గాయమైంది. సిడ్నీలోని ఓ ఆసుపత్రిలో రెండు రోజులు ఐసీయూలో ఉండి చికిత్స తీసుకోవాల్సి వచ్చింది.

## అలా చేస్తే షమి పునరాగమనాన్ని
# ఎవరూ అడ్డుకోలేరు: ఇర్ఫాన్ పఠాన్



: టీమ్ఇండియా పేసర్ మహ్మద్ షమికి సెలక్టర్లు మరోసారి మొండిచేయి చూపారు. జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు అతడిని ఎంపిక చేయలేదు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత షమికి ఏ ఫార్మాట్లోనూ భారత జట్టులో చోటు దక్కడం లేదు. దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ సెలక్టర్ల తీరును ప్రశ్నించాడు. 200 ఓవర్లు వేసిపురోగతి సాధించాలో సెలక్షన్ కమిటీకి తెలుసని ఘాటుగా వ్యాఖ్యానించాడు. 'షమీ గురించి పెద్ద చర్చ జరుగుతోంది. అతని భవిష్యత్తు ఏంటి? కొన్ని మ్యాచ్‌లు ఆడి జట్టు నుంచి బయటకు వెళ్లే వ్యక్తి కాదతను. 4 400 కంటే ఎక్కువ వికెట్లు తీసి ఆపై జట్టుకు దూరమైతే ఫిట్‌నెస్‌పై ప్రశ్నలు లేవనెత్తడం సహజం. ఇది ప్రతి ఒక్కరికీ జరుగుతుంది.



# అలాగైతే దీపిక, కియారా కూడా కష్టమే!

పెళ్లి అయిన తర్వాత తల్లి కూడా అయితే? నటిగా మునుపటి అంత వేగంగా పని చేయలేము? అన్నది అలియాభట్ అభిప్రాయంగా చెప్పుకొచ్చింది.వీకొంత కాలంగా ఇండస్ట్రీలో హవా ఎవరిది అంటే? పెళ్లైన భామలు..తల్లులుగా ప్రమోట్ అవుతున్న వారి పేర్లే వినిపిస్తున్నాయి. దీపికా పదుకొణే, కియారా అద్వానీ, అలియాభట్, కీర్తి సురేష్, నయనతార తో పాటు ఇంకొంత మంది డిమాండింగ్ భామలుగా హైలైట్ అయ్యారు. పెళ్లైన తర్వాత వారి మార్కెట్ రెట్టింపు అయిందని...కొత్త అవకాశాలన్నీ వారికే ఎక్కువగా వస్తున్నాయని సర్వేలు సైతం తేల్చాయి. పెళ్లిని ఓ సెంటిమెంట్ గా భావించి అవకాశాలు ఇచ్చే దర్శక, నిర్మాతలు పెరిగారని మీడియా కథనాలు అంతకంతకు వెడెక్కించాయి.వీళ్ల వేగం చూసి ఇప్పట్లో ఎదురెళ్లడం కూడా కష్టమన్నట్లు మిగతా భామలు ఓ అంచనాకి వచ్చేసినట్లు ప్రచారం జరిగింది. కానీ అసలు సంగతి ఏంటి అంటే? పెళ్లి అవ్వడం వరకే. పెళ్లి అయిన తర్వాత తల్లి కూడా అయితే? నటిగా మునుపటి అంత వేగంగా పని చేయలేము? అన్నది అలియాభట్ అభిప్రాయంగా చెప్పుకొచ్చింది. తల్లైన తర్వాత తాను సినిమాలు తగ్గించానని...ఇప్పుడు అంత యాక్టివ్ గా పనిచేయలేకపోతున్నానని తెలిపింది. ముఖ్యంగా యాక్షన్ నేపథ్యం గల చిత్రాలు చేయాలంటే? ఎక్కువ ఎనర్జీ ఖర్చు అవుతుందని.. టేక్ ల మీద టేకులు తీసుకుంటే అలసట తొందరగా వస్తుందని ఆ కారణంగానే తాను సినిమాలు తక్కువగా చేస్తున్నట్లు తెలిపింది.ఇటీవలే దీపికా పదుకొణే కూడా 'కల్కి 2' నుంచి ఎగ్జిట్ అయిన సంగతి తెలిసిందే. ఇదీ భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్. సుమతి పాత్ర కోసం దీపిక కూడా ఎక్కువగానే శ్రమించింది. గర్భవతి పాత్రలో దీపిక ఎఫెర్ట్ అంతా తెరపై కనిపించింది. మొదటి భాగంలో కనిపించింది కాసేప అయినా? రెండవ భగంలో దీపిక పోర్షన్ ఎక్కువగా ఉంటుంది. కానీ దీపిక 'కల్కి 2' నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. అధిక పని గంటలు పని చేయాలని నిర్మాతల డిమాండ్ అందుకు అధిక పారితోషికం చెల్లించాలని దీపిక డిమాండ్ చేయడం తెలిసిందే.దీపికా పదుకొణే ఎగ్జిట్ ని పరిశీలిస్తే? అలియా భట్ చెప్పినట్లు 'కల్కి 2' శ్రమను తట్టుకోలేక దీపిక ఎగ్జిట్ అవ్వడానికి మరో కారణం కూడా అయి ఉండొచ్చు. దీపిక కూడా తల్లైన నేపథ్యంలో మునుపటిలా సినిమాలు చేయడం లేదు. ఆచితూచి ప్రశాంతంగా ఉండే కాన్సెప్ట్ లనే ఎంచుకుంటున్నారు. అలాగే కియారా అద్వాణీ కూడా వేగం తగ్గించి సినిమాలు చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# బాక్సాఫీస్ వసూళ్లతో నాకేం పని!



సక్సెస్ అయినా ఫెయిలైనా ఇందులోకి ఇన్వాల్వ్ కానిది ఎవరు అంటే హీరోయిన్లు..సినిమాలో ఇతర నటీనటులు. సినిమా హిట్ అయితే అందరితో పాటు తమకి పేరొస్తుంది6:00 ్రావీసినిమా సక్సెస్ అయితే? అందులో అందరూ భాగస్వాములవుతారు. సక్సెస్ లో ఎవరికివారు తమ పాత్రే కీలకమంటారు. ముఖ్యంగా ఈ రకమైన చర్చ దర్శక, హీరోల మధ్య కొంత కాలం క్రితం ఉండేది. ఇప్పుడా బాధ్యత చాలా వరకూ దర్శకుడే తీసుకుంటున్నాడు. కొంత మంది హీరోలు కూడా స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ వైఫల్యం గురించి కూడా ఓపెన్ అవుతున్నారు. సక్సెస్ అయినా? ఫెయిలైనా ఇందులోకి ఇన్వాల్వ్ కానిది ఎవరు? అంటే హీరోయిన్లు..సినిమాలో ఇతర నటీనటులు. సినిమా హిట్ అయితే అందరితో పాటు తమకి పేరొస్తుంది.లేకపోతే లేదు అని లైట్ తీసుకునే వాళ్లు కొందరుండగా? మరికొంత మంది అంతే బాధ్యతగానూ ఉంటారు. సక్సెస్..ఫెయిల్యూర్ ని ఓ ఒత్తిడిగా భావిస్తుంటారు. తాజాగా ఈ విషయంపై బాలీవుడ్ నటి కృతిసనన్ కూడా ఓపెన్ అయింది. తాను ఎలాంటి కథ ఎంపిక చేసుకున్నా? ఒకదాని కొకటి భిన్నంగా ఉండాలనే కోరుకుంటానంది. నటించిన అన్ని సినిమాలు అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించాలని ఆశించకూడదంది. ఏ సినిమా నచ్చుతుందో? ఏ సినిమా నచ్చదో అంచనా వేయడం అంత సులభం కాదంది. తనకు నచ్చిన సినిమా తన పక్క సీట్లో కూర్చున్న మరొకరికి నచ్చకపోవచ్చు.సినిమా ఫలితాలు..బాక్సాఫీస్ ఫలితాల గురించి అయితే ఆసలే ఆలోచించనంది. ఏ సినిమాకు కమిట్ అయినా నిజాయితీగా పనిచేసి బయటకు రావడం తప్పు! మిగతా ఏ విషయాలు కూడా పట్టించుకోనంది. వాటిని అనవసరమైన విషయాలగానే పరిగణిస్తానంది. సినిమాలో తన పాత్ర ఎంత వరకూ అన్నది ముందే డిసైడ్ అయిపో తుందట. ఆ ప్రకారమే తాను ముందుకెళ్తానంది. అనవసరంగా దర్శక, నిర్మాతలతో పూసుకోవడం వంటి పనులు నచ్చవంది. చేసిన పని నిజాయతీగా పనిచేసి బయటకు వచ్చేయడంతో సరి. బాక్సాఫీస్ వద్ద సినిమా ప్రభావం చూపాలంటే ఎన్నో అంశాలుంటాయంది .అవన్నీ దర్శకుడి మీద..అతడి పనితనంపై ఆధారపడి ఉంటాయి. వాటిలో నటులు ఎలా భాగమవుతారంది. కాబట్టి వాటి గురించి ఎంత మాత్రం టెన్షన్ తీసుకోనంది. ఎంత పెద్ద సినిమా రిలీజ్ అయినా ఏ మాత్రం ఒత్తిడికి గురికా నంది. తాను ఏ సినిమాకు పని చేసినా కేవలం పాత్రలో ప్రయాణాన్ని మాత్రమే ఆస్వాదిస్తానంది.అయిన 'తేరే ఇష్క్ మే' తో మరో పత్తి' తో నిర్మాత గానూ ప్రయాణం మొదలు పెట్టిన సంగతి ఫలితాలు సాధించ లేదు. నటిగా అదే ఏడాది 'క్రూ'తో కూడా మరో భారీ విజయాన్నే అందుకుంది.



# గ్లామర్ తో కట్టిపడేస్తున్న కేతికా శర్మ..

చాలా రోజుల తర్వాత కేతిక శర్మ మంచి గ్లామర్ ట్రీట్ ఇచ్చిందని కామెంట్లు చేస్తున్నారు.ఈ మధ్యకాలంలో కాస్త సమయం దొరికితే చాలు హీరోయిన్స్ వెకేషన్ కి వెళ్తున్నారు. కొంతమంది ఫ్యామిలీతో వెళ్తే మరికొంతమంది సింగిల్ గా వెళ్లి తమ సమయాన్ని ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఇంకొంతమంది ఫ్రెండ్స్ తో వెళ్తూ అక్కడి వీధులు చుట్టేస్తూ మరింత ఆనందాన్ని పొందుతున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు చాలామంది షిప్ ప్రయాణం చేస్తూ అక్కడే తమ అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మరో బ్యూటీ కూడా షిప్ లో ప్రయాణిస్తూ తన అందాలను ఆరబోస్తూ ఫాలోవర్స్ ను ఉక్కిరిబిక్కిరి చేసింది. తన అందాలతో కుర్రాళ్లకు గాలం వేస్తూ చెమటలు పట్టించింది. ఆమె ఎవరో కాదు ప్రముఖ బ్యూటీ కేతిక శర్మ.తాజాగా వెకేషన్ కి వెళ్ళిన ఈమె సముద్ర యానం చేస్తూ షిప్ నుండి కొన్ని ఫోటోలను ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. అందులో ఈమె షేర్ చేసిన ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అమ్మడి అందాలకు ఫిదా అవుతున్నారు. చాలా రోజుల తర్వాత కేతిక శర్మ మంచి గ్లామర్ ట్రీట్ ఇచ్చిందని కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం కేతిక శర్మ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తున్నాయి. చాలా రోజుల తర్వాత కేతిక ఇలా అందాలు ఆరబోయడంతో కామెంట్ బాక్స్ లో అభిమానులు ఫైర్ ఎమోజీలతో నింపేస్తున్నారు.1995 డిసెంబర్ 24న ఇండియాలోని న్యూఢిల్లీలో జన్మించిన ఈమె చదువు పూర్తి అయిన తర్వాత మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ డబ్స్ మాష్ వీడియోల ద్వారా సోషల్ మీడియాలో భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె.. ఈ వీడియోలతోనే దర్శకుల కంట్లో పడి కెరియర్ ను మొదలుపెట్టింది .తొలిసారి 2021లో పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ పూరీ హీరోగా నటించిన రొమాంటిక్ అనే సినిమాలో హీరోయిన్గా అవకాశం దక్కించుకొని.. నటన రంగ ప్రవేశం చేసింది. ఈమె నటనపై విమర్శకులు ప్రశంసలు కురిపించడమే ా నటించిన లక్ష్య అనే సినిమాలో కూడా హీరోయిన్గా అవకాశాన్ని దక్కించుకుంది. ఈ సినిమాకి కూడా విమర్శకుల ప్రశంసలు లభించాయి. ఇక 2022లో మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా వచ్చిన రంగ రంగ వైభోగంగా సినిమాలో హీరోయిన్గా నటించింది. ఇక తర్వాత సాయి ధరంతేజ్ యాక్సిడెంట్ తర్వాత తన మేనమామ పవన్ కళ్యాణ్ తో కలిసి నటించిన బ్రో సినిమాలో సాయి ధరంతేజ్ సరసన నటించింది. ఈ సినిమా ఆ ఏడాది అత్యధిక వసూళ్ల సాధించిన ఐదవ చిత్రంగా నిలిచింది. ఇక ఇటీవల రాబిన్ హుడ్, సింగిల్ వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె విజయ్ 69 మూవీలో కూడా నటిస్తోంది.

# యష్ టాక్సిక్..అదే నిజమైతే కష్టమే?



గోవా నేపథ్యంలో 1980లో సాగే డ్రగ్ మాఫియా కథగా దీన్ని గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తోంది.దీ: వీకన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ -టాక్సిక్:ది ఫైరీ టేల్ ఆఫ్ గ్రోన్ అప్స్- పేరుతో పీరియడ్ గ్యాంగ్ స్టర్ డ్రామాని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. యష్, గీతూ మోహన్ దాస్ స్క్రిప్ట్ అందించారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ అధినేత వెంకట్ కె. నాయారణతో కలిసి ఈ మూవీని భారీ స్థాయిలో హీరో యష్ నిర్మిస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హ్యూమ ఖురేషీ, రుక్మిణీ వాసంత్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు.గోవా నేపథ్యంలో 1980లో సాగే డ్రగ్ మాఫియా కథగా దీన్ని గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తోంది. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. కన్నడతో పాటు ఇంగ్లీష్‌లోనూ రూపొందుతున్న ఈ మూవీని పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేయబోతున్నారు. నదియాగా కియారా అద్వానీ, ఎలిజబెత్‌గా హ్యూమా ఖురేషీల ఫస్ట్ లుక్ పోస్టర్‌లని విడుదల చేసిన మేకర్స్ తాజాగా నయనతార లుక్‌ని విడుదల చేశారు. ఇందులో నయన్ గంగ అనే కీలక పాత్రలో కనిపించబోతోంది.మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకుని పవర్‌ఫుల్ లుక్‌లో నయనతార కనిపించి సినిమాపై అంచనాల్ని పెంచేసింది. ఇందులో మొత్తం ఐదుగురు క్రేజీ హీరోయిన్‌లు నటిస్తున్నారు. ఇప్పటి వరకు నదియాగా కియారా అద్వానీ, ఎలిజబెత్‌గా హ్యూమా ఖురేషీ, గంగగా నయనతార ఫస్ట్ లుక్‌లని పరిచయం చేశారు. ఈ ఏడాది మార్చి 19న భారీ స్థాయిలో ఈ మూవీ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారి చర్చనీయాంశం అవుతోంది.ఇందులో నయనతార మోడ్రన్ డ్రెస్‌లో కనిపిస్తూ ఓ వ్యక్తికి షేక్ హ్యాండ్ ఇస్తుండగా.. తనని అనుసరిస్తూ బ్లాక్ హ్యాట్, వైట్ సూట్ ధరించి యష్ కనిపించాడు. ఆ పక్కనే హ్యూమఖురేషీ రెడ్ డ్రెస్‌లో కనిసిస్తోంది. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్‌లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొంత మంది నయన, యష్ స్టైలిష్‌గా ఉన్నారని కామెంట్ చేయగా మరి కొంత మంది మాత్రం బాంబే వెల్వెట్‌ని గుర్తు చేస్తోందన్నారు. మరో నెటిజన్ -బాంబే వెల్వెట్ మళ్లీనా? అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు.దీంతో టాక్సిక్‌పై అనుమానాలు మొదలయ్యాయి. నయనతార స్టైలిష్ లుక్‌ని రిలీజ్ చేసినప్పుడు పెరిగిన అంచనాలు ఇది మరో బాంబే వెల్వెట్ అనే కామెంట్‌లు రావడంతో నీరుగారి పోతున్నాయి. ఇదే నిజమైతే టాక్సిక్ యష్‌కు భారీ పరాజయాన్ని అందించడం ఖాయం అని, తెలిసి తెలిసి ఇలాంటి పొరపాటుని యష్ చేయడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

# ప్రభాస్ రాజాసాబ్.. చర్చంతా క్లైమాక్స్ కోసమే.



.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పుడు ది రాజా సాబ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే.దీఎ: వీ ్రాత్ఖుంష్ట్రుఖ్అ్ష్ట్ర వీపాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పుడు ది రాజా సాబ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా నుంచి ఇప్పటివరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు మిక్స్ డ్ రెస్పాన్స్ వచ్చినా, తాజాగా రిలీజ్ చేసిన ట్రైలర్ మాత్రం సినిమాపై ఉన్న నెగటివ్ టాక్ ను పూర్తిగా మార్చేసింది.రాజా సాబ్ ట్రైలర్ కు లభించిన పాజిటివ్ రెస్పాన్స్ తో పాటు ప్రీ రిలీజ్ ఈవెంట్ సినిమాను మళ్లీ ట్రెండింగ్ లోకి తీసుకొచ్చింది. దీంతో సోషల్ మీడియాలో ది రాజా సాబ్ పై చర్చ ఊపందుకుంది. ముఖ్యంగా ఇప్పుడు సినిమా క్లైమాక్స్ కోసం జోరుగా చర్చ సాగుతోంది. అందుకు కారణం.. ప్రమోషన్స్ లో మారుతి, ప్రభాస్ చేసిన వ్యాఖ్యలే.ఓ ఇంటర్వ్యూలో మారుతి.. సినిమాలో క్లైమాక్స్ భాగమే దాదాపు 35 నుంచి 40 నిమిషాల పాటు ఉంటుందని మారుతి తెలిపారు. సాధారణంగా క్లైమాక్స్ కు ఇంత పెద్ద రన్ టైమ్ ఉండటం అరుదు కావడంతో ప్రేక్షకుల్లో ఇంట్రెస్ట్ పెరిగింది. అదే సమయంలో ప్రభాస్.. మారుతి క్లైమాక్స్ ను పెన్నుతో కాదు, మెషిన్ గన్ తో రాసినట్టుందంటూ ప్రభాస్ ప్రశంసించారు.స్టార్ హీరో నోట ఇలాంటి కామెంట్ రావడం సినిమాపై భారీ ఎక్స్పెక్టేషన్స్ క్రియేట్ అయిపోయాయి. నిజానికి.. ప్రభాస్ ఇంతకుముందు ఎప్పుడూ తన సినిమాల క్లైమాక్స్ కోసం ఆ రేంజ్ లో మాట్లాడలేదు. కానీ ఇప్పుడు మాత్రం రాజా సాబ్ మూవీ విషయంలో బహిరంగంగా ప్రశంసలు చేయడం సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది.దీంతో మారుతి ఈసారి ఏం ప్లాన్ చేశాడన్నది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో ప్రీ క్లైమాక్స్ లో హాస్పిటల్ సీక్వెన్స్ ఉంటుందని టాక్. ఆ సీన్ లో ప్రభాస్ యాక్టింగ్, మారుతి విజువల్ ట్రీట్మెంట్, సీజీ వర్క్ తో పాటు ఓ కీలక ట్విస్ట్ సినిమాకు హైలైట్ గా నిలుస్తుందని అంటున్నారు. కచ్చితంగా క్లైమాక్స్ పై ఫుల్ గా ఇంట్రెస్టింగ్ క్రియేట్ చేస్తుందట ఆ సీన్.ఇక సినిమా మేకింగ్ విషయానికి వస్తే, ది రాజా సాబ్ కు నాలుగు గంటలకు పైగా రా ఫుటేజ్ ఉందని మారుతి వెల్లడించారు. పెద్ద సినిమాలంటే ఎక్కువ షాట్స్ తీస్తామని, కానీ థియేటర్లలో చూసేది మూడు గంటల మూవీ మాత్రమేనని తెలిపారు. కానీ తన దగ్గర మరో గంట నిడివితో ఫుటేజ్ ఉందని, తీసేసిన సన్నివేశాలు కూడా చాలా బాగుంటాయని మరో ఇంటర్వ్యూలో చెప్పారు.ప్రభాస్ ప్రతి విషయంలో డీటెయిల్స్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతారని, సినిమా ద్వారా తాను ఎంతో నేర్చుకున్నానని మారుతి తెలిపారు. జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా సినిమా భారీగా విడుదల కానుండగా, జనవరి 8న పెయిడ్ ప్రీమియర్లు ప్లాన్ చేశారు. మరి ప్రభాస్, మారుతి హైప్ క్రియేట్ చేసిన క్లైమాక్స్ ఎంతటి విధంగా మెప్పిస్తుందో వేచి చూడాలి.